ప్రజాశక్తి

శనివారం 2 నవంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

'పెరల్'ను వదలని సిఐడి

- మరో రెండు రోజులు బీరు ఫ్యాక్టరీలో తనిఖీలు
- భారీగా రికార్డులు అమరావతికి తరలింపు

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డికి చెందిన పెరల్ డిస్టలరీని సిఐడి వదిలేలా కనిపించడం లేదు. గత నెలలో రెండు రోజుల పాటు శింగరాయకొండ మండలం, పాత శింగ రాయకొండలో ఉన్న పెరల్ డిస్టలరీలో మద్యం తయారీ కంపెనీ లలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. గత ప్రభుత్వంలో మద్యం వ్యాపారం వెనక ఎవరన్నారు అనే అంశంపై సుదీర్ఘంగా రెండు రోజుల పాటు రాత్రింబవళ్లూ తనిఖీలు చేప ట్టారు. ఆ తనిఖీల్లో భారీగా కంపెనీలో ఉన్న రికార్డులను స్వాధీనం చేసుకొని అమరావతికి తీసుకువెళ్లారు. తాజాగా గత రెండు రోజుల నుంచి మళ్లీ సిఐడి తనిఖీలు మొదలుపెట్టారు. అప్పుడు మద్యం కంపెనీ అయితే ఇప్పుడు బీరు ఫ్యాక్టరీని తనిఖీ చేసి.. దానికి సంబంధించిన రికార్డులపై దృష్టి పెట్టారు. ఈ దాడుల నేపథ్యంలో ఎవరిపై చర్యలుంటాయనే చర్చ జరుగుతోంది.

రాస్తారోకో చేస్తున్న మహిళలు

మద్యం దుకాణం వద్దని..

మహిళల రాస్తారోకో

▶ మెయిన్ 5లో

భయో మోసం.!

- సరైన అనుమతులు, నాణ్యత లేకుండా ఉత్పత్తులు
- అధిక ధరలకు విక్రయిస్తూ వ్యాపారుల చేతివాటం
- గుంటూరు నుంచి యథేచ్ఛగా సరఫరా
- నిలువునా మోసపోతున్న రైతన్నలు
- ఇంత జరుగుతున్నా కన్నెత్తి చూడని అధికారులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

రసాయన ఎరువులు, పురుగుల మందులతో హాని జరుగుతోందన్న భావనతో రైతులు బయో ఉత్పత్తుల వాడకం వైపు మొగ్గు చూపుతున్నారు. భూసారాన్ని, పంటల నాణ్యతను కాపాడుకోవడానికి సేంద్రీయ, జీవ ఎరువులను వినియోగిస్తున్నారు. దీనిని అదునుగా చేసుకుంటున్న వ్యాపారులు బయో ఉత్పత్తుల పేరిట మోసాలకు పాల్పడుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సరైన అనుమతులు లేకుండా పురుగుల మందుల అవశేషాలను కలిగిన ఉత్పత్తులను విక్రయిస్తున్న దుకాణాదారులు కర్షకులను ఆర్థికంగా దెబ్బతీసి సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలున్నాయి. ఇప్పటికే కాలం కలిసిరాక విత్తిన విత్తనాలు మొలకలు రాక, ఎదిగిన పంట కాపు కాయక పెట్టుబడి పెట్టిన రూ.లక్షలు మట్టిపాలవుతుండగా బయో మోసం మరింత నష్టం చేకూరుస్తోందన్న అభిప్రాయాలున్నాయి. తక్కువ ధరకు అమ్మవలసి ఉన్న బయో ఎరువు మూడింతలు అదనంగా రైతులకు అంటగడుతున్నారు.

నియోజకవర్గ పరిధిలో..

యర్రగొండపాలెం నియోజకవర్గం పరిధిలో బయో ఎరువుల అమ్మకాల్లో వ్యాపారులు అక్రమంగా లక్షలు గడించినట్లు సమాచారం. కొన్ని బయో కంపెనీలు సేంద్రియ, జీవ ఎరువుల పేరిట కనీస నాణ్యత లేకుండా తయారు చేసిన ఎరువులను నియోజకవర్గంలో కొందరు ఫెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్స్ దుకాణాల నిర్వాహకులు రైతులకు అంటగడుతున్నారు. కర్షకుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని లక్షల్లో క్యాష్ చేసుకుంటున్నారు. కాగా గతంలో పలు ప్రాంతాల్లో పట్టుబడ్డ అనుమతులు లేని బయో ఉత్పత్తులే దానికి నిదర్శనంగా నిలుస్తు న్నాయి. 1996 నుంచి జీవ ఉత్పత్తులు మార్కెట్‌లోకి రాగా కొన్నేళ్లుగా వీటి వాడకం బాగానే పెరిగింది. ఇటీవల వందల కంపెనీలు తమ బయో ఉత్పత్తులను మార్కెట్లోకి తెచ్చాయి. కనీస లైసెన్సులు, పత్రాలు లేకుండా తమకు ఇష్టం వచ్చినట్టుగా ఎరువులను తయారు చేసి రైతుల నోట్లో మట్టికొడుతున్నాయి. సేంద్రియ ఎరువులు అమ్ముతున్నామని చెబుతూ దాని మాటున ఆయా ఎరువుల్లో పురుగు మందులకు సంబంధించిన రసాయనాలను కలుపుతున్నారన్న ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి.

అధికారుల మాట పెడచెవిన..

బయో ఎరువులు, పురుగు మందులు అమ్మకాలు చేయొద్దని దుకాణదారులకు చెప్పినా వినకుండా బయ్యర్లు ఇష్టారీతిన బయో మందుల అమ్మకాలు సాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బయో కంపెనీలు తమ ఉత్పత్తులు ఎరువుల చట్టంలోకి రావంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించి ▶ 3లో

చీమకుర్తిలో సిపిఎం జిల్లా మహాసభలు

- డిసెంబర్ 13 ,14 ,15 తేదీలలో నిర్వహణ
- రైతాంగ ఉద్యమాలు, కార్మిక పోరాటాలు, వ్యవసాయ కార్మికుల స్థితిగతులపై మహాసభల్లో చర్చ
- జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి
- సిపిఎం జిల్లా కమిటీ డిమాండ్
- జిల్లా మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

జిల్లా మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి -ఒంగోలు సబర్బన్

సిపిఎం జిల్లా 14వ మహాసభలు డిసెంబర్ 13, 14, 15 తేదీలలో చీమకుర్తిలో జరగనున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ తెలిపారు. మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్లను పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులతో కలిసి శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హనీఫ్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా అభివద్ధికి నిధులు కేటాయించాలని, జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లాను వెనుకబడిన జిల్లాగా గుర్తించినట్లు ఇటీవల బడ్జెట్ సమావేశాల సందర్భంగా కేంద్రం ప్రకటన చేసింది తప్ప అభివద్ధికి సంబంధించి ఆచరణలో ఎలాంటి నిధులూ విడుదల చేయలేదని విమర్శించారు. ఇది పాలకుల దివాళాకోరుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. జిల్లాలో రైతాంగ ఉద్యమాలు, కార్మిక పోరాటాలు, వ్యవసాయ కార్మికుల స్థితిగతులపై పార్టీ జిల్లా మహాసభల్లో చర్చిస్తామని తెలిపారు. రైతులు, రైతు కూలీలు, కార్మికులు, విద్యార్థులు, యువజనులు.. అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభల్లో సమగ్రంగా చర్చించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రజాసమస్యలను ప్రస్తావిస్తూ, జిల్లా అభివద్ధికి చర్యలు చేపట్టాలని కోరుతూ ఈ నెల 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 15వ తేదీన తహశీల్దార్ కార్యాలయాలు, జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా ఉంటుందని తెలిపారు. జిల్లా ఏర్పాటయ్యి ఇన్నేళ్లు కావస్తున్నా ఏ రంగంలోనూ అభివద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాగు, సాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 28 ఏళ్ల గడిచినా వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాకపోవడం దుర్మార్గమన్నారు. నాలుగేళ్లలో పూర్తి కావలసిన ప్రాజెక్టుని పాలకులు అనేక సంవత్సరాలుగా నాన్చుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో మిగిలిన ప్రాజెక్టుల పరిస్థితి కూడా అలాగే ఉందన్నారు. పారిశ్రామిక అభివద్ధి పూర్తిగా క్షీణించిందని తెలిపారు. దొనకొండ పారిశ్రామిక కారిడార్, కనిగిరి నిమ్జ్ ఊసే లేదని వివరించారు. అభివృద్ధికి సంబంధించి ప్రతి విషయంలో ఎదురుచూపులే తప్ప పరిష్కారం లేదని తెలిపారు. గతంలో టిడిపి వాళ్లు ఏమీ చేయలేదని, ఐదేళ్లు వైసిపి వాళ్లు కాలయాపన చేశారని తెలిపారు. ఇప్పుడు సంకీర్ణ ప్రభుత్వం వాళ్ల పరిస్థితి కూడా అలాగే కనిపిస్తోందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు మరో రెండేళ్లు పడుతుందని ఇటీవల ▶ 3లో

మాట్లాడుతున్న మంత్రి స్వామి

లబ్ధిదారులకు

త్వరలో టిడ్కో ఇళ్లు..

- ఎన్నికల హామీల అమలుకు ప్రాధాన్యం
- మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

టిడ్కో ఇళ్లను పూర్తిచేసి.. త్వరలోనే లబ్ధిదారులకు పంపిణీ చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమం, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమం, సచివాలయాలు, వాలంటీర్ల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు పేద ప్రజలకు సేవ. సంక్షేమాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. శుక్రవారం ఒంగోలు సంతపేటలోని బాలాజీ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వద్ద నిర్వహించిన "దీపం-2.0" పథకంలో భాగంగా పేదలకు సంవత్సరానికి మూడు వంటగ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందించే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధనరావు, జెసి ఆర్.గోపాలకృష్ణ, ఐఒసిఎల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలలో భాగంగా మరో ప్రతిష్టాత్మకమైన దీపం-2.0 పథకాన్ని అమలులోకి తెస్తున్నామన్నారు. ఆర్థిక ప్రయోజనం పొందేందుకు అర్హులందరూ ఈకెవైసి చేసుకోవాలని మంత్రి తెలిపారు. ఎస్‌సి కార్పొరేషన్‌కు డ్వాక్రా సంఘాలను అనుసంధానం చేసి లబ్ధిదారులకు రుణాలు ఇస్తామన్నారు.

49 గ్యాస్ ఏజెన్సీల ద్వారా సిలిండర్లు

జిల్లాలోని మొత్తం 49 గ్యాస్ ▶ 3లో

ఘనంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం

ప్రజాశక్తి-దర్శి

దర్శి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పొట్టిశ్రీరాములు వీధి లోని ఆయన విగ్రహానికి, గాంధీ విగ్రహాలకు ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు కొల్లా భాస్కర్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు త్యాగాన్ని పలువురు ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొగ్గవరపు సుబ్బారావు, మునగ ఆంజనేయులు, చీదెండ్ల బసవయ్య, పానుగంటి మోహన్, ఎస్ఎస్ఎన్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No : 283/2018

IN

O.S.No : 148/2018

పందరబోయిన నడిపి గంగయ్య ..పిటిషనర్/వాది

వర్సస్

పందరబోయిన ఆదెమ్మ మరియు వగైరాలు

...రెస్పాండెంట్లు / ప్రతివాదులు

To

4వ రెస్పాండెంట్ / 4వ ప్రతివాది

దుడ్డుకూరి విజయ లక్ష్మి భర్త బాదరయ్య,
వయస్సు 37 సంవత్సరాలు, హిందూ,
వ్యవసాయం,సూరావారిపల్లి గ్రామం,
కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ / వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్‌లో నీవు పై కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 07-11-2024న వాయిదా వుండినది. కావున నీవు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు నీవు స్వయంగా కానీ, లేదా నీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై నీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో నీ పరోక్షమందు సదరు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 01-11-2024 ఇట్లు

శ్రీ పి. యన్. శేషశయనా రెడ్డి,
శ్రీ యం. రంగారెడ్డి,
పిటిషనర్/వాది పరం అడ్వకేట్స్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా,
ఆంధ్రప్రదేశ్

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 475/2022

1. పెగళ్ళపాటి నారాయణమ్మ
2. పెగళ్ళపాటి వెంకట రమణ
3. పెగళ్ళపాటి వెంకటేశ్వర్లు ..వాదులు

వర్సస్

1. పెగళ్ళపాటి గాలెయ్య
2. పెగళ్ళపాటి శ్రీదేవి .. ప్రతివాదులు

To,

ప్రతివాదులు

D1) పెగళ్ళపాటి గాలెయ్య తండ్రి లేట్ సంగయ్య,
వయస్సు 62 సంవత్సరాలు, హిందూ,
ఉప్పర కులం, రిటైర్డ్ ఉద్యోగి

D2) పెగళ్ళపాటి శ్రీదేవి భర్త గాలెయ్య,
వయస్సు 54 సంవత్సరాలు, హిందూ,
ఉప్పర కులం, గృహిణి

ప్రతివాదులందరి చిరునామా

మొహిద్దీన్ పురం గ్రామం,
అర్ధవీడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాదులు మీ నుండి దావా పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ : 26-12-2024న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణ లుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 01-11-2024 ఇట్లు

శ్రీ భూపని వెంకటేశ్వరరావు,
వాదుల తరపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 646/2022

పిక్కిలి రంగస్వామి ..వాది

వర్సస్

పిక్కిలి నరసింహులు ..ప్రతివాది

To,

ప్రతివాది చిరునామా

పిక్కిలి నరసింహులు తండ్రి రంగనాయకులు,
హిందూ, వ్యాపారం, వయస్సు 40సంవత్సరాలు,
నివాసం: సంగపేట గ్రామం, రాచెర్ల మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు దావాను దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 06-11-2024 వ తేదీ వాయిదా వున్నది. కావున మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 01-11-2024 ఇట్లు

శ్రీ పి.యన్. శేషశయనారెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

O.S.No : 318/23

కెనరా బ్యాంక్ నెల్లూరు బస్టాండు బ్రాంచి రిప్రజెంటెడ్ బై బ్రాంచి. మేనేజరు ఒంగోలు...వాది

వర్సెస్

లింగిశెట్టి శ్రీనివాసులు వగైరా ...... ప్రతివాదులు

To

2వ ప్రతివాది

ఇరుగు వెంకట సుబ్బయ్య, తండ్రి సుబ్బయ్య
డోర్ నెంబర్ 56-1-6/148
బాలాజీ నగర్ ఒంగోలు టౌన్ & మండలం.
ప్రకాశం జిల్లా.

వాది దావా పరిహారము రాబట్టుకోను నిమిత్తం పైనెంబరు మీపై దావా దాఖలు చేయగా మీకు దావా సమన్లు నిమిత్తము తేది : 04-12-2024న ఉదయం 10 గంటల 30 నిమిషాలు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీఆక్షేపణలు తెలుపగలరు లేనియెడల మీపరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు

దండూరి వెంకటేశ్వర్లు
వాది తరపు న్యాయవాది
జిల్లా కోర్టు ఆవరణ,
ఒంగోలు, ప్రకాశం జిల్లా
సెల్ నెంబర్ : **9397865123**

CHANGE OF NAME & DOB

I,GS No. 179010X: PNR- BORRA SANJIVA RAYUDU, R/o. Reddicherla Village, Reddicherla Post, Komarolu mandal, Prakasam District, Andhra Pradesh - 523373, I hereby state that in my Army (GREF) service records Wife name and DOB are wrongly mentioned as K RATHNA, DOB 15-02-1988, in my Service Records. The Correct name and DOB are BORRA RATHNA, DOB 14-02-1986 vide affidavit shown before public notary dated 30.10.2024.

రేపు యుటిఎఫ్ మండల కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) మండల కౌన్సిల్ సమావేశం ఈ నెల 3వ తేదీ ఆదివారం స్థానిక వడ్డీపాలెం ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శు లు జే వెంకట్రావు, షేక్ బాదుషా, జిల్లా కార్యదర్శి అరియారం సురేష్ తెలిపారు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 148/2018

పందరబోయిన నడిపి గంగయ్య ..వాది

వర్సస్

పందరబోయిన ఆదెమ్మ మరియు వగైరాలు

...ప్రతివాదులు

To

4వ ప్రతివాది చిరునామా

దుడ్డుకూరి విజయ లక్ష్మి భర్త బాదరయ్య,
వయస్సు 37 సంవత్సరాలు, హిందూ,
వ్యవసాయం, సూరావారిపల్లి గ్రామం,
కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబర్ దావాలోని వాది మీ నుండి పరిహారం రాగోరి పై నెంబరు దావాను దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు 07-11-2024 వ తేదీ వాయిదా వున్నది. కావున మీరు వాయిదా రోజు ఉదయం గం. 10:30 ని.లకు పై కోర్టు నందు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడును.

// పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 01-11-2024 ఇట్లు

శ్రీ పి.యన్.శేషశయనా రెడ్డి,
శ్రీ యం.రంగారెడ్డి,
అడ్వకేట్స్, గిద్దలూరు.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

O.S.No : 170/2023

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శ్రీ బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ బ్రాంచి,రిప్రజెంటెడ్ బై సీనియర్ బ్రాంచి మేనేజరు ఒంగోలు ..వాది

వర్సెస్

యం.కె ఇంటీరియర్ అండ్ ఎలక్ట్రికల్ వర్క్స్, రిప్రజెంటెడ్ బై ప్రోపరేటర్ శ్రీమతి మాటూరి మునిషా ...... ప్రతివాదులు

To

శ్రీమతి మాటూరి మునిషా, భర్త కిషోర్,
ప్రోపరేటర్ యం.కె ఇంటీరియర్ అండ్ ఎలక్ట్రికల్ వర్క్స్, డోర్ నెంబర్ :26-42-390, రెండవ లైన్,
భాగ్యనగర్,ఆర్టీవో ఆఫీస్ దగ్గర, ఒంగోలు,
ప్రకాశం జిల్లా.

వాది దావా పరిహారము రాబట్టుకోను నిమిత్తం పైనెంబరు మీపై దావా దాఖలు చేయగా మీకు దావా సమన్లు నిమిత్తము తేది : 22-11-2024 న ఉదయం 10 గంటల 30 నిమిషాలు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని లేక వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపగలరు లేని యెడల మీ పరోక్షమందువిచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు. //

ఇట్లు

దండూరి వెంకటేశ్వర్లు
వాది తరపు న్యాయవాది
జిల్లా కోర్టు ఆవరణ
ఒంగోలు, ప్రకాశం జిల్లా
సెల్ నెంబర్ : **9397865123**

పదవ తరగతి సర్టిఫికెట్ పోయినది

పెద్ద దోర్నాల మండలం చిలకచర్ల గ్రామానికి చెందిన కాట్రావత్ పుల్లేనాయక్ కుమారుడు గైమంత్రు నాయక్ నాకు చెందిన పదవతరగతి సర్టిఫికెట్ పోయినది. చిలకచర్ల గ్రామం నుంచి పెద్ద దోర్నాలకు ఆటోలో వస్తుండగా మార్గ మధ్యలో జారిపోయినవి. వెతికిన కనిపించలేదు. సర్టిఫికెట్ నెంబర్ 0916130371. ఎవరికైనా దొరికిన యెడల తమకు అందజేయగలరని మనవి.

కాట్రావత్ గైమంత్రు నాయక్
చిలకచర్ల గ్రామం,
పెద్ద దోర్నాల మండలం.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. 849/2021

in

O.S. 527/2021

తాళ్ళూరి వెంకట వేణుగోపాలరావు

....పిటిషనరు/వాది

వర్సస్

అన్నా శివయ్య చనిపోతే ఆయన వారసులు భార్య
1) అన్నా సుజాత కుమార్తెలు
2) మోదాల లక్ష్మీ ప్రసన్న
3) శివాపురం మౌనిక

.. రెస్పాండెంట్లు /ప్రతివాదులు

To

3వ ప్రతివాది చిరునామా :

శివాపురం మౌనిక భర్త కిరణ్ కుమార్,
హిందు, గృహిణి, వయస్సు సుమారు 26 సం.లు,
999-ఎ, అల్విన్ కాలనీ, ఫేజ్1,
సరస్వతి శిశుమందిర్ దగ్గర,
కూకట్ పల్లి పోస్ట్, హైదరాబాద్,
తెలంగాణ రాష్ట్రం - 500072
Younger daughter of the deceased
ప్రస్తుత నివాసం : క్రిష్ణంశెట్టిపల్లె గ్రామం
మరియు పోస్ట్, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లోని పిటిషనరు మీ పై Attachment Before Judgement (హోలు జప్తి) కోరుచూ హోలుజప్తి పిటిషన్‌ను పై కోర్టు నందు దాఖలు చేసియున్నాడు. సదరు పిటిషన్ పై నీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 13-11-2024 వ తేది పై కోర్టులోయున్నది. నీవు వాయిదా రోజు ఉదయం గం.10:30 ని.లకు నీవు స్వయంగా గాని, లేదా నీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై, నీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో నీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

స్థలం: గిద్దలూరు
తేదీ: 01-11-2024 ఇట్లు

శ్రీ తురగా ఈశ్వర అంజనీ కుమార్,
పిటిషనరు/వాది పరం అడ్వకేట్,
గిద్దలూరు.

మహారాజశ్రీ గౌరవనీయులైన చీరాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్ట్ లో

I.P..No:31/2021

Between:

ముంగర పద్మజా ...... వాది

మరియు

1. నున్న వెంకట రోశయ్య మరియు వగైరాలు

..... ప్రతివాదులు

To

పెరిశెట్ల యశోద,
W/o. పృథ్వి చంద్రబాబు, హిందూ, గృహిని,
R/o. విద్య నగర్, జాండ్రపేట, గ్రామం,
చీరాల మండలం, బాపట్ల జిల్లా.

పై నెంబరు దావాలో మీకు ఎన్ని సార్లు దావా సమన్లు పంపిననూ తీసుకోకుండా ఇబ్బంది కలుగ చేయుస్తునందున ఈ పేపర్ ప్రకటన ద్వార దావా సమన్లు మీకు జారీ అగునట్లుగా పై కోర్ట్ వారు ఉత్తర్వులు జారీ చేసినారు. మీకు ఏమైనా అభ్యంత రాలు ఉన్నయెడల తేదీ : 07-11-2024 న ఉదయం గం.10-30. నిముషాల కు మీరు గానీ నీ తరపు వకీలు ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసినది. లేని యెడల మీపరోక్షమందు తీర్మానించబడునని తెలియ జేయడమైనది

వాయిదా తేది: 07-11-2024

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

చీరాల
తేదీ :30-10-2024 ఇట్లు

వల్లం రమేష్ బాబు,అడ్వకేట్
వాది తరుపు న్యాయవాది, చీరాల.
R/O.D NO.7-10 market station
vetapalam post and mandal
Road bapatla district, PIN:523187.
0/0.BEHIND VETAPALEM POLICE
VETAPALEM RAILWAY STATION
VETAPALEM MANDAL,
BAPATLA DISTRICT

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. 811/2021

in

O.S. 515/2021

దూదేకుల పీరయ్య ..పిటిషనరు/వాది

వర్సస్

అన్నా శివయ్య చనిపోతే ఆయన వారసులు భార్య
1) అన్నా సుజాత కుమార్తెలు
2) మోదాల లక్ష్మీ ప్రసన్న
3) శివాపురం మౌనిక

....రెస్పాండెంట్లు /ప్రతివాదులు

To

2వ ప్రతివాది చిరునామా :

మోదాల లక్ష్మీప్రసన్న భర్త మల్లిఖార్జున,
హిందూ, గృహిణి, వయస్సు సుమారు 28 సం.లు,
R/o 2వ ఫ్లోర్, ఫ్లాట్ నెం.ఎ 209,
సప్తగిరి అపార్ట్మెంట్స్, సోరన్ హౌస్, వార్తుర్ విలేజి
మరియు పోస్ట్, బెంగుళూరు సౌత్ - 560087,
Elder daughter of the deceased
ప్రస్తుత నివాసం : క్రిష్ణంశెట్టిపల్లె గ్రామం
మరియు పోస్ట్, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.,

3వ ప్రతివాది చిరునామా :

శివాపురం మౌనిక భర్త కిరణ్ కుమార్,
హిందు, గృహిణి, వయస్సు సుమారు 26 సం.లు,
999-ఎ, అల్విన్ కాలనీ, ఫేజ్1, సరస్వతి శిశు మందిర్ దగ్గర,
కూకట్ పల్లి పోస్ట్, హైదరాబాద్,
తెలంగాణ రాష్ట్రం - 500072
Younger daughter of the deceased
ప్రస్తుత నివాసం: క్రిష్ణంశెట్టిపల్లె గ్రామం
మరియు పోస్ట్, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లోని పిటిషనరు మీ పై Attachment Before Judgement (హోలు జప్తి) కోరుచూ హోలుజప్తి పిటిషన్ ను పై కోర్టు నందు దాఖలు చేసియున్నాడు. సదరు పిటిషన్ పై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 15-11-2024 వ తేది పై కోర్టులో యున్నది. మీరు వాయిదా రోజు ఉదయం గం.10:30 ని.లకు మీరు స్వయంగా గాని, లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో హాజరై, మీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనిచో మీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

స్థలం: గిద్దలూరు
తేదీ: 01-11-2024 ఇట్లు

శ్రీ తురగా ఈశ్వర అంజనీ కుమార్,
పిటిషనరు/వాది పరం అడ్వకేట్,
గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No : 230/2019

బాలు చిన్నక్క ..వాది

వర్సస్

1. బాలు కృష్ణారెడ్డి
2. బాలు కోటిరెడ్డి
3. బాలు బాల అంకి రెడ్డి
4. బాలు సుబ్బారెడ్డి
5. బాలు రమణా రెడ్డి ..ప్రతివాదులు

To,

2వ ప్రతివాది చిరునామా

బాలు కోటిరెడ్డి తండ్రి 4వ కోటి లింగారెడ్డి,
వయస్సు 52 సంవత్సరాలు,హిందూ, కాపు,
రైతు, దొడ్డంపల్లి గ్రామం, గిద్దలూరు మండలం,
ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ నుండి దావా పరిహారం రాగోరి పై దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు కోర్టుకు హాజరై ఆక్షేపణలు తెలుపుటకు తేదీ 20-11-2024న వాయిదా వుండినది. కావున మీరు వాయిదా రోజున ఉదయం 10-30 నిమిషాలకు మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణ లుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమందు సదరు దావాను విమర్శించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 01-11-2024 ఇట్లు

శ్రీ భూపని వెంకటేశ్వర రావు,
వాది తరపు న్యాయవాది,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.

'భయో' మోసం.!

(మొదటిపేజీ తరువాయి)

వ్యవసాయ శాఖ జోక్యం చేసుకోవద్దన్న ఉత్తర్వులు పొందుతున్నాయి. వాటిని అడ్డుపెట్టుకుని ఇష్టారీతిన విక్రయాలు సాగిస్తున్నాయి. బయో ఉత్ప త్తుల అమ్మకాల్లో వ్యవసాయశాఖ జోక్యం చేసుకోవద్దన్న ఉత్తర్వుల కారణంగా నమూనాలకు సంబంధించి అనుమానిత ఉత్పత్తులపై ఫలితాలు వచ్చే వరకు వ్యవసాయ శాఖ వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. దీనివల్ల రైతులకు ఇబ్బంది ఎదురైనప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడానికి అవకాశం లేకుండా పోతుందని కొందరు అధికారులు అభిప్రాయపడుతున్నారు. దీన్నే అదునుగా తీసుకుంటున్న కొందరు వ్యాపారులు నేరుగా అమ్మకాలు సాగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అనుమతులు లేకున్నా బుకింగ్‌లు..

బయో కంపెనీలకు సంబంధించి అనుమతులు లేకపోయినా గ్రామాల్లో తిరిగి బుకింగ్ లు చేసు కుంటున్నాయి. ఏపీలోని గుంటూరుకు చెందిన కొన్ని బయో కంపెనీల నిర్వాహకులు ఇక్కడకు బయో ఎరువులు తెప్పిస్తున్నట్లు తెలిసింది. రైతులు పేర్లతో బుకింగ్‌లు చేసుకుంటున్నట్టు సమాచారం, అనంతరం ఇక్కడి రైతులను తమ ఆధార్ కార్డులు తీసుకుని అక్కడకు వచ్చి స్టాకు తీసుకెళ్లమంటున్నట్టు తెలిసింది. అక్కడకు వెళ్లి తెచ్చుకుంటున్న రైతులకు నష్టం వాటిల్లినప్పటకీ ఇక్కడ అధికారుల జ్యుడిసియన్ పరిధి దాటి ఉండటంతో ఏమీ చేయలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

తనిఖీలు ఎక్కడ.?

కల్తీ జీవ, సేంద్రియ ఎరువుల అమ్మకాలు జరుగుతు న్నాయని తెలిసినా వాటి అమ్మకాలు ఆపే హక్కు లేకుండా పోయిందని పలువురు అధికారులు చెబుతున్నారు. ఎరువులను స్వాధీనం చేసుకున్న అనంతరం ఆయా ఎరువుల శాంపిళ్లను తీసుకుని టెస్టులకు పంపడం, మినహా ఎలాంటి చర్యలు తీసుకోలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయంటున్నారు.

బయో మందులు వాడి నష్టపోతున్నాం..

బోయలపల్లి దాసు, రైతు, ఒడ్డుపాలెం

పంటలు ఏపుగా పెరిగి పూత, పిందె బాగా వచ్చి అధిక దిగుబడి వస్తుందని చెప్పడంతో రైతులు బయో మందులను వాడుతున్నారు. వాస్తవానికి ఇవి నకిలీ మందులో, మంచి మందులో తెలియక ఇబ్బందులు పడుతున్నారు. వ్యాపారులు చెప్పిన మాటలు విని వేలాది రూపాయలు ఖర్చు చేసి బయో మందులు పంటలకు వాడుతున్నారు. కానీ పంటల్లో మార్పు ఏమీ లేదు.

వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

దుగ్గెంపూడి తిరుపతిరెడ్డి,

రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి

యర్రగొండపాలెం ప్రాంతంలో నకిలీ బయో మందుల విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. రైతులు కొనుగోలు చేసి నష్టపోతున్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని నకిలీ బయో వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి. రైతాంగాన్ని ఆదుకోవాలి.

డిఇఒకు అభినందనలు తెలుపుతున్న నాయకులు

డిఇఒకు అభినందనలు

ప్రజాశక్తి - గిద్దలూరు

జిల్లా విద్యాశాఖాధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎ.కిరణ్ కుమార్‌ను హిందీ టీచర్స్ యూనియన్ జిల్లా నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హిందీ టీచర్స్ యూనియన్ తరపున శు భాకాంక్షలు తెలిపి, జ్ఞానపీఠ అవార్డు గ్రహీతైన ప్రసిద్ధ హిందీ కవి రామ్ధారి సింహ్ దినకర్ చిత్రపటాన్ని బహూకరించారు .ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ హిందీ సబ్జెక్టులో విద్యార్థులు ఏ అంశాలు చదివితే సులువుగా ఉత్తీర్ణత అవుతారనే విషయాల గురించి చర్చించారు. డిఇఒను కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు పిఎం.ఖాన్, జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ మొర్రి పిచ్చయ్య యాదవ్, జిల్లా అధ్యక్షుడు సుభాని, ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, కనిగిరి డివిజన్ అధ్యక్షుడు రమేష్ బాబు, ఆర్థిక కార్యదర్శి హుస్సేన్, సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

డ్వాక్రా గ్రూపు మహిళల ఖాతాలోని నగదు స్వాహా

ఆలస్యంగా వెలుగు చూసిన ఘటన

ప్రజాశక్తి- రాచర్ల

బ్యాంకు అధికారులతో వివోఎ కుమ్మక్కై ఓ పొదుపు గ్రూపు ఖాతాలోని నగదును స్వాహా. ఈ ఘటన రాచర్లలోని ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో ఆలస్యం వెలుగులోకి వచ్చింది. అందిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని అనుమలవీడు గ్రామానికి చెందిన అంకిత అనే డ్వాక్రా గ్రూపుకు చాల కాలం నుంచి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకులో పొదుపు ఖాతా ఉంది. గత కొంత కాలం క్రితం ఆ గ్రూపు బ్యాంకు ఖాతాపై లావాదేవీలు జరపటం లేదు. ఆ గ్రూపు ఖాతాలో రూ .53,000 నగదు నిల్వ ఉంది. వివోఎ డి.భాగ్యలక్ష్మి సంబంధిత గ్రూపు సభ్యులకు తెలియకుండా గ్రూపులోని ఫస్ట్ లీడర్ తలపాటి స్నేహలతకు బదులుగా గ్రూపులోని బద్దేటి సుజాత అనే మహిళను ఫస్ట్ లీడర్‌గా తీర్మానించి బ్యాంకు ఖాతాలో ఆ పేరు నమోదు చేయించింది.

అనంతరం వివోఎ ,బ్యాంక్ సిబ్బంది కుమ్మక్కై, బ్యాంకు ఖాతాలోని రూ. 53,000 డ్రా చేశారు. ఈ విషయాన్ని ఆలస్యంగా గుర్తించి అంకిత పొదుపు గ్రూపు సభ్యులు మహిళా సమాఖ్య ద్వారా విచారించగా అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ విషయంపై విచారణ జరిపి అవినీతిపాల్పడిన వివోఎ, బ్యాంకు అధికారులపై చర్యలు తీసుకోవాలని బాధిత మహిళలు కోరుతున్నారు.

పిబి సప్లయ్ ఛానల్‌పై రైతుల పర్యటన

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండల పరిధిలోని బింగినపల్లి, పెద్దన్నపాలెం గ్రామానికి చెందిన 50 మంది రైతులు పాలేరు-బిట్రగుంట సప్లై ఛానల్‌ను బింగినపల్లి చెరువు వద్ద నుంచి కందుకూరు మండలం జిల్లలమూడి వరకూ గురువారం పరిశీలించారు. ఒక్కొక్క రైతులు రూ.5,000 వంతున పెట్టుబడి పెట్టి వరి నారు పోశారు. పూర్తిస్థాయిలో వర్షం పడక నీరు లేకపోతే తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని భావించారు. అందులో భాగంగా స్లయ్ ఛానల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎగువ ప్రాంతాన కురిసే వర్షపు నీరు ఈ సప్లై ఛానల్ ద్వారా దిగువన ఉన్న జరుగుమల్లి మండలం బిట్రగుంట, శింగరాయకొండ మండలం పాకల, ఊళ్ళపాలెం, బింగినపల్లి గ్రామాలకు చెందిన 9 చెరువులకు నీరు చేరుతుందన్నారు. ఈ చెరువులకు వచ్చే నీటిపై ఆధారపడి వేల ఎకరాల భూమిని రైతులు సాగు చేసుకుంటున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల పాలనలో సప్లై ఛానల్‌లోని చిన్న చిన్న అడ్డంకులను కూడా తొలగించకపోవడంతో చెరువులకు నీరు చేరలేదన్నారు. రైతులు తీవ్ర ఇబ్బందులకు గురైనట్లు తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో ఈ సప్లై ఛానల్ పరిధిలోని కొన్ని గ్రామాలకు చెందిన నాయకులు

పాలేరు-బిట్రగుంట సప్లయ్ ఛానల్‌ను పరిశీలిస్తున్న రైతులు

ఇరిగేషన్ అధికారులు సూచించిన నియమాలకు విరుద్ధంగా సొంత పైపులైన్లను ఏర్పాటు చేసుకొని చివరి గ్రామాల చెరువులకు నీరు చేరకుండా ఇబ్బందులు గురిచేసినట్లు తెలిపారు. ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఈ సప్లై ఛానల్‌లో అక్రమంగా ఏర్పాటు చేసిన పైప్ లైన్లను తొలగించి చివరి గ్రామాల చెరువులకు నీరు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. పాలేరు-బిట్రగుంట సప్లై ఛానల్‌లోని సమస్యలను రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి, డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌ఛార్జి, రాష్ట్ర మారీటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్తామని రైతులు తెలిపారు.

త్వరలో టిడ్కో ఇళ్లు..

(మొదటిపేజీ తరువాయి)

ఏజెన్సీల ద్వారా దీపం-2.0 పథకంలో లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నట్లు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఇప్పటి వరకు ఈ.కె.వై.సి. చేయించుకున్న 4,80,711 మంది దీపం-2.0 పథకంలో లబ్ధిపొందడానికి అర్హత కలిగి ఉన్నట్లు తెలిపారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి మొదటి ఉచిత సిలిండర్‌ను ఏప్రిల్-జూలై, రెండో ఉచిత సిలిండర్ ను ఆగస్ట్- నవంబరు, 3వ ఉచిత సిలిండరును డిసెంబరు-మార్చి మధ్య కాలంలో బుక్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

పేద కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటు

గ్యాస్ సిలిండర్లపై రాయితీ ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ పెన్షన్లు పొందలేని వారిని గుర్తించి జనవరిలో వారికి కూడా అందిస్తామన్నారు. త్వరలోనే పేదలకు రెండు సెంట్ల ఇళ్ల స్థలం కేటాయించి ఇళ్లు కూడా మంజూరు చేస్తామన్నారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ ఉచిత గ్యాస్ సిలిండర్ల ద్వారా పేదల కుటుంబాలలో రాష్ట్ర ప్రభుత్వం దీపావళి వెలుగులు నింపిందన్నారు. కార్యక్రమానికి సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు. అనంతరం ఈ పథకం ద్వారా లబ్ధిపొందిన మహిళలకు బ్యాంకు చెక్కును అందించారు. లబ్ధిదారు పి.శ్రీలక్ష్మి ఇంటికి మంత్రి, కలెక్టర్, జెసి, ఎమ్మెల్యే, మేయర్, జన సేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, బిజెపి ఒంగోలు నియోజకవర్గ కన్వీనర్ వై.యోగయ్య యాదవ్, ప్రజాప్రతినిధులు వెళ్లి ఉచిత గ్యాస్ సిలిండర్ అందించారు. ఉచిత గ్యాస్ సిలిండర్లను తీసుకువెళ్లే ఆటోల ర్యాలీకి వీరు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో డిఎస్ఒ ఎస్.పద్మశ్రీ, ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మీ ప్రసన్న, గ్యాస్ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

'సర్దార్' కు నివాళి

ప్రజాశక్తి-మార్కాపురం

మాజీ ఉప ప్రధాని కీర్తిశేషులు సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశ సమైక్యత కోసం విశేష కృషి చేశారని, తద్వారా ఉక్కు మనిషిగా కీర్తి గడించారని డాక్టర్ శామ్యూల్ జార్జి ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి ఆదిమూలపు విశాల్ కొనియాడారు. జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదిమూలపు విశాల్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు మహనీయుల స్ఫూర్తితో దేశ ఐక్యత కోసం, అభివృద్ధి కోసం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. రాజబాబు, అకడమిక్ డీన్ డాక్టర్ ఎం.మస్తానయ్య, వివిధ విభాగాల అధిపతులు, సురేష్ కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో సిపిఎం జిల్లా మహాసభలు

(మొదటిపేజీ తరువాయి)

టిడిపికి చెందిన మంత్రులు తెలపడమే అందుకు సాక్షాత్కారమని వివరించారు. పాలకులు హామీలు ఇస్తున్నారు తప్ప అమలుకు చిత్తశుద్ధితో పనిచేయడం లేదని విమర్శించారు. ఇటీవల ప్రకటించిన కరువు మండలాలు జాబితాలో జిల్లాకు సంబంధించి ఒక్క మండలం కూడా లేకపోవడం దుర్మార్గమన్నారు. జిల్లాలో 11 మండలాల్లో తీవ్ర వర్షాభావం ఉందని నివేదికలు చెబుతున్నప్పటికీ ఒక్క మండలం కూడా కరువు జాబితాలో చోటు సంపాదించకపోవడం పాలకుల వైఫల్యానికి నిదర్శనం అని తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, రైతులు, రైతు కూలీలు, యువకులు, విద్యార్థులు అందరూ కష్టాల్లో ఉన్నారని పేర్కొన్నారు. వారి సమస్యల మీద వారిని చైతన్యం చేసే దిశగా, ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు రూపొందించే విధంగా వచ్చే నెలలో జరిగే తమ పార్టీ మహాసభలు ఉంటాయని తెలిపారు. ఈ మహాసభలను జిల్లాలోని ప్రజలు ఆర్థికంగా, హార్థికంగా సహాయసహకారాలు అందించి విజయవంతం చేయాలని కోరారు. మహాసభల సందర్భంగా డిసెంబర్ 13వ తేదీన సాయంత్రం చీమకుర్తిలో భారీ ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 14 ,15 తేదీల్లో ప్రతినిధుల సభ ఉంటుందన్నారు. 13వ తేదీ జరిగే బహిరంగ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు, కారుసాల సుబ్బరావమ్మ, కె.ఉమామహేశ్వరరావు హాజరుకానున్నట్లు తెలిపారు.

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఎంతో విశ్వాసంతో ప్రస్తుత ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారని గుర్తుచేశారు. వారి విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా పాలకుల చర్యలు కనిపించడం లేదన్నారు. రైతులు అతివృష్టి, అనావృష్టితో నష్టపోయారని, వారి ఉపశమనానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని చెప్పారు. రోడ్ల పరిస్థితి అలాగే ఉందన్నారు. నూతన పారిశ్రామిక విధానం ప్రకటించినప్పటికీ అది అమలుకు నోచుకోలేదన్నారు. దొనకొండ పారిశ్రామిక కారిడార్, కనిగిరి నిమ్జ్, కొత్తపట్నం ఫిషింగ్ హార్బర్ నిర్మాణాలకు చర్యలు చేపట్టాలని కోరారు.

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ గత మూడేళ్ల కాలంలో జరిగిన ప్రజా ఉద్యమాలను సమీక్షించి, రాబోయే రోజుల్లో చేపట్టబోయే ఉద్యమాల గురించి వచ్చే నెలలో జరిగే జిల్లా మహాసభలో చర్చిస్తామని తెలిపారు. విద్యా, వైద్యం, ప్రాజెక్టులు తోపాటు అన్ని వర్గాల ప్రజల సమస్యల మీద మహాసభల్లో చర్చించి తీర్మానాలు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఫ్లోరిన్ సమస్య అనేక మండలాల్లో తీవ్రంగా ఉందని, దాని పరిష్కారానికి పాలకులు చర్యలు చేపట్టాలని కోరారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పునాటి ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బిట్రగుంట జడ్‌పి పాఠశాలను సందర్శించిన డిఇఒ

ప్రజాశక్తి-టంగుటూరు

10వ తరగతి విద్యార్థులకు డిశంబరు నెలాఖరుకు సిలబస్ పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎ. కిరణ్ కుమార్ ఎంఇఒ నాగేంద్రవదన్‌ను ఆదేశించారు. జరుగుమల్లి మండలం కె.బిట్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శు క్రవారం డిఇఒ సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులందరూ ఉత్తీర్ణ సాధించాలన్నారు. అందు కోసం సబ్జెక్టుల వారీగా ఉపాధ్యాయుల నుంచి పరీక్షా సన్నద్ధత ప్రణాళిక డిఇఒ తీసుకున్నారు. సబ్జెక్టుల్లో ఉపాధ్యాయులు అనుసరిస్తున్న బోధనా పద్ధతులు, పరీక్షా విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయుడు ముగ్గురు విద్యార్థులను దత్తత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు బత్తల నాగేంద్ర వదన్, డి. శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మినారాయణ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

న్యూజిలాండ్‌కు ఏలూరి, వేగేశన

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఎంఎల్‌ఎలు ఏలూరి సాంబశివరావు, నరేంద్రవర్మ

న్యూజిలాండ్ జరుగుతున్న తెలుగు దేశం విజయోత్సవ వేడుకలకు పర్చూరు, బాపట్ల శాసన సభ్యులు ఏలూరి సాంబ శివరావు, వేగేశన నరేంద్రవర్మ శుక్రవారం న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లారు. రాష్ట్రంలో తెలుగు దేశం భారీ మెజారిటీతో విజయం సాధించడంతో అక్కడ తెలుగుదేశం శ్రేణులు విజయోత్సవ సంబరాలు నిర్వహించనున్నారు. ఆంధ్ర తెలుగు అసోసియేషన్ ఆహ్వానం మేరకు వెళ్లారు. నవంబర్ 3, 4 తేదీల్లో పాల్గొంటారు.

ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్న ఆనందబాబు

ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ

ప్రజాశక్తి - అమృతలూరు

మండలంలోని ఇంటూరులో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని శాసన సభ్యులు నక్క ఆనందబాబు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, రేపల్లె ఆర్డీఓ రామలక్ష్మి పాల్గొన్నారు.

రేపల్లె : ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకు సాగుతోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. మండలంలోని గుడ్డికాయలంక గ్రామంలో మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దారు ఎం శ్రీనివాసరావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, ధర్మతేజ పాల్గొన్నారు.

చెరుకుపల్లి : సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఉచిత సిలిండర్ అందజేస్తున్నట్లు టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ కన్వీనర్ మత్తి భాస్కరరావు, సర్పంచ్ వై సుబ్బారావు, తహశీల్దారు సిహెచ్ పద్మావతి, నిజాంపట్నం జడ్పిటిసి నర్రా వెంకటసుబ్బయ్య, తెలుగుదేశం నాయకులు ఎంఆర్‌కె మూర్తి, మాజీ సర్పంచ్ గోగినేని వసుధ, టిడిపి మండల అధ్యక్షులు మల్లాది రామకృష్ణ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మోర్ల అక్షర

నూతక్కిలో శుక్రవారం నిర్వహించిన అండర్ 14 రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల ఎంపికల్లో సూరేపల్లి విపి అండ్ జివిఎస్‌ఎం ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని మోర్ల అక్షర ఎంపికైనట్లు హెచ్‌ఎం శ్రీనివాసరావు తెలిపారు. ఈనెల 9, 10, 11తేదీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు మోర్ల అక్షర ప్రాతినిధ్యం వహించనున్నట్లు చెప్పారు. పాఠశాల అధ్యక్షులు వేపూరి చలమ య్య, కార్యదర్శి రావు వెంకట కృష్ణారావు, విద్యార్థిని ని, పిఇటి జివిఎస్ నాగేశ్వరరావును అభినందించారు.

ఎంఎల్‌సి ఓటుకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

డిగ్రీ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరు ఎంఎల్‌సి ఎన్నికల ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిపి డివి లలిత కుమారి సూచించారు. కోనేటిపురంలో వైసిపి ఇన్చార్జ్ వరికూటి అశోక్ బాబు ఆదేశాల మేరకు గ్రామాల్లో పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 6లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, సర్పంచ్ మార్ల కోటేశ్వరమ్మ, ఎంపిటిసి మల్లోలు ఉషారాణి పాల్గొన్నారు.

చీరాల ప్రాంత సమగ్రాభివృద్ధికి చర్యలు చేపట్టాలి

వాడరేవు మినీ హార్బర్ నమూనా చిత్రం

వాడరేవు తీరంలో మినీ హార్బర్ నిర్మాణ ప్రదేశం

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వ హయాం లోనైనా చీరాల ప్రాంత సమగ్రాభివృద్ధికి ఎలాంటి పనులు చేపట్టాలనే విషయమై సమగ్ర పరిశీలన చేసి తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. చీరాల – బాపట్ల పట్టణాల మధ్య లో ప్రభుత్వ స్థలాలు గుర్తించి జిల్లా కేంద్ర శాశ్వత భవనాలు నిర్మాణం చేపట్టడం ద్వారా రెండు పట్టణాలను సమాంత రంగా అభివద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. భూమి కొనుగోలు చేసైనా సరే పేదలకు నివేశన స్థలాలు ఇవ్వాలి. గొర్రెలు, మేకలు సీజనల్ వ్యాధులతో మత్యువాత పడటం వల్ల పెంపకం దారులు నష్టపోతున్నారు. జీవాలకు భీమా కల్పించడంతోపాటు సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమైన టీకాలను సకాలంలో ఉచితంగా ఇవ్వడం ద్వారాపెంపకం దారులను కాపాడాలి. పాడిరైతులకు ప్రభుత్వం ప్రోత్సాహకం అందించాలి.

మత్స్యకార జీవన బతి వెంటనే విడుదల చేయాలి

సముద్రంలో మత్స్య సంపద వద్ధికోసం ప్రతిఏటా మే నెల నుండి జూన్ వరకు రెండు నెలల పాటు సంధికాలం లో వేట నిషేదం ప్రకటిస్తారు. ఈ వేట విరామ సమయం లో మత్స్యకారులకు ప్రభుత్వం జీవన బతి కింద రూ.10 వేలు ఇవ్వాల్సి ఉంది. ఈఏడాది మరో రూ.10వేలు కలిపి అర్హులైన ఒక్కొక్క మత్స్యకార కుటుంబానికి రూ.20వేలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కాని నేటికి అది నెర వేర లేదు. వెంటనే జీవన బతి విడుదల చేసి మత్స్యకారు లను ఆదుకోవాలి. వాడరేవు సముద్ర తీరంలో రూ.450 కోట్లతో మినీ హార్బర్ నిర్మాణానికి కేంద్రం ప్రభుత్వం నిధు లు మంజూరు చేసింది. ఈ మేరకు స్థలం ఎంపికలు జరి గాయి. టెండర్లు పిలిచారు. కానీ ఇప్పటి వరకు పనులు ప్రారంభించలేదు. వెంటనే మినీ హార్బర్ నిర్మాణ పనులు ప్రారంభించాలి. వాడరేవు నుండి రామాపురం వరకు విస్త రించిన సముద్ర తీరంలో టూరిజంశాఖ ఆధ్వర్యంలో పర్యా టక రంగం అభివద్ధి చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు చూపించాలి. పర్యాటకులకు రక్షణ చర్యలు చేపట్టాలి. ప్రమాదాల నుండి కాపాడేందుకు గత ఈతగాళ్లను ఏర్పా టు చేయడంతో పాటు పోలీసు రక్షణ కల్పించాలి. సము ద్రంలో లోతును సూచిస్తూ ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేయాలి. పట్టణ ప్రజల అవసరాలకు తగిన స్థాయిలో డ్రైనేజీ వ్యవస్థలో మార్పు రాలేదు. పెరిగిన జనాబాకు తగిన స్థాయిలో పారిశుద్య కార్మికులను పెంచలేదు. జనాభాకు తగిన స్థాయిలో పారిశుద్య కార్మికుల సంఖ్యను పెంచి పారిశుద్య పనులను మెరుగు పరచాలి.

కుందేరు ఆక్రమణలు తొలగించి అభివద్ధి చేయాలి

పట్టణంలోని మురుగునీటి పారుదలకు అవకాశం ఉన్న కుందేరు ఆక్రమణలు తొలగించాలి. కుందేరు స్థలాన్ని కొల తలు తీసి హద్దులు నిర్ణయించాలి. కుందేరుకు ఇరువైపు పూర్తిగా విస్తరించి రివిట్‌మెంట్ వాల్ నిర్మాణం చేయాలి. కుందేరులో జంగిల్ క్లియరెన్స్ చేసి నీటి పారుదలకు అనువుగా అభివద్ధి చేయాలి. బుడమేరు తరహాలు వరద ప్రమాదం వచ్చే పరిస్థితి రాకముందే అభివద్ధి చేయాలి. పట్టణాన్ని పారిశ్రామికంగా అభివద్ధి చేసేందుకు ఈపూరు పాలెం వద్ద కేటాయించిన ఆటోనగర్ స్థలంలో మౌళిక వసతులు కల్పించాలి. చిన్నతరహా పరిశ్రమల స్థాపనకు ఎపిఐఐసి ద్వారా ప్రభుత్వమే ఆర్థిక వనరులు సమకూర్చి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి.

కొమ్మమూరు నీటిని ఇవ్వాలి

గవినివారిపాలెం ఎత్తిపోతల పథకానికి ప్రస్తుతం ఈపూరుపాలెం స్ట్రెయిట్‌కట్ ద్వారా మురుగునీటిని ఇస్తున్నందున భూములు కలుషితం అవుతున్నాయి. రైతులు పంటల నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఎత్తిపోతల పథకాల పరిధిలో ఆయకట్టు స్థిరీకరించి సాగునీటిని ఇవ్వాలి. సాగు భూములకు ఉప్పునీటి ప్రమాదాన్ని నివారించాలి. ఈపూరు పాలెం స్ట్రెయిట్‌కట్ సముద్రంలో కలిసే ప్రాంతంలో ఉన్న సీమౌత్ అన్యాక్రాంతమైంది. సీమౌత్ ప్రాంతాన్ని పునపరి శీలన చేయాలి. గవినివారిపాలెం, విజయలక్ష్మిపురం, పచ్చ మొగిలి ప్రాంతాల్లో వ్యవసాయ భూముల్లోకి వస్తున్న సముద్రపు ఉప్పునీటి ప్రమాదాన్ని నివారించి వ్యవసాయ భూములు కాపాడేందుకు చర్యలు చేపట్టాలి. వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందే పంట కాల్వల్లోని గుర్రపుడెక్క, తూటి కాడ తొలగించి సాగునీటిని ఇవ్వాలి. వాడరేవు, పిడుగు రాళ్ల కొత్తబైపాస్ నిర్మాణ ప్రాంతాల్లో ప్రస్తుతం రాకపోక లకు సాగిస్తున్న అన్ని రహదారుల వద్ద అండర్‌పాస్, సర్వీసు రోడ్లు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలి. బైపాస్ నిర్మాణం కారణంగా వాడరేవు రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న ప్రాంతంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. కొత్తబైపాస్ నిర్వాసితులకు ప్రత్యామ్నయం చూపించాలి.

చేనేత పార్కు నిర్మాణం చేపట్టాలి

చేనేత వత్తిలో ఉపాధి అవకాశాలు పెరిగే విధంగా చేనేత పార్కు నిర్మాణం చేయాలి. ఈ ప్రాంతంలో నిల్వ ఉన్న చేనేత ఉత్పత్తులు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఆప్కో ద్వారా చర్యలు చేపట్టాలి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మజూరీలు పెంచుతూ ఒప్పందం చేసేందుకు కార్మిక శాఖ చర్యలు చేపట్టాలి. చీరాలలో కేంద్రీయ విద్యాలయం ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలి.

జంట పట్టణాలుగా అభివృద్ధి చేయాలి : సిపిఎం

చీరాల – బాపట్లను జంట పట్టణాలుగా అభివృద్ధి చేసేందుకు సమిష్టి కృషి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, చీరాల కార్యదర్శి ఎన్ బాబూ రావు కోరారు. సిపిఎం చీరాల ప్రాంతీయ మహాసభలు శని, ఆది వారాల్లో స్థానిక అంబేద్కర్ భవన్‌లో జరుగుతున్న సంద ర్భంగా సమగ్రాభివృద్ధికి తీసుకోవలసిన చర్యల విషయమై సభల్లో చర్చించనున్నట్లు తెలిపారు.

ఉమ్మడి ప్రకాశం ఖోఖో జట్టుకు శిక్షణ పూర్తి

ప్రజాశక్తి - పంగులూరు

స్కూల్ గేమ్స్ ఉమ్మడి ప్రకాశం ఖో ఖో బాలుర జట్టు

అనకాపల్లి జిల్లా తుమ్మపాలలో ఈనెల 2నుండి 4 వరకు జరగనున్న అండర్ 17 స్కూల్ గేమ్స్ పోటీల్లో పాల్గొననున్న ఉమ్మడి ప్రకాశం జిల్లా ఖోఖో బాలుర జట్టుకు శిక్షణ పూర్తయినట్లు ఖో ఖో రాష్ట్ర కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి శుక్రవారం తెలిపారు. గత 10రోజులుగా స్థానిక మాగుంట సుబ్బరామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాలలోని ఎస్‌ఆర్‌ఆర్ ఖోఖో అకాడమీలో శిక్షణ క్యాంపు జరిగినట్లు తెలిపారు. శిక్షణ క్యాంపుకు జిల్లా కార్యదర్శి, కంచర్లవారిపల్లి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు భవనం కాశీవిశ్వనాథరెడ్డి, రుద్రవరం పిడి కె హనుమంతరావు కోచ్‌లుగా వ్యవహరించారని స్కూల్ గేమ్స్ జిల్లా సెక్రెటరీ హాజీరా బేగం తెలిపారు. ఈ జట్టు రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం సాధించాలని క్రీడాకారులను ఆశీర్వదించారు.

జింకలను పరిశీలిస్తున్న అటవీశాఖ అధికారులు

వాహనం ఢీకొని జింక మృతి

ప్రజాశక్తి - ముండ్లమూరు

మండలంలోని వేంపాడు పోలవరం రోడ్డు వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో జింక శుక్రవారం మృతి చెందినది. స్థానిక పోలీసులకు తెలియపర్చగా అటవీ శాఖ అధికారులకు పోలీసులు తెలిపారు. అటవీ శాఖ జిల్లా అధికారి బి నరసింహారావు, ఎఫ్‌ఎస్‌ఓ మోహనరావు, దర్శి బీట్ అధికారి ఎస్ అమర, ముండ్లమూరు పోలీసులు ఘటన స్థలానికి వెళ్లి చనిపోయిన జింకను పరిశీలించారు. స్థానిక పశు వైద్యశాలకు జింకను తరలించగా పశువైద్యాధికారి విజయలక్ష్మి అటవీ శాఖ అధికారులు సమక్షంలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మృతి చెందిన జింకను పోలీసులు సమక్షంలో దహణం చేశారు.

రోడ్డు మ్యాప్ పరిశీలిస్తున్న కలెక్టర్ జెవి మురళి

జాతీయ రహదారి భూముల పరిశీలన

ప్రజాశక్తి - పర్చూరు

వాడరేవు – పిడుగురాళ్ల జాతీయ రహదారి167ఎ నిర్మాణానికి సేకరించిన భూములను కలెక్టర్ జె వెంకట మురళి శుక్రవారం పరిశీలించారు. మండలంలో ఆయన శుక్రవారం పర్యటించారు. జాతీయ రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు. భూ సేకరణ పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తహశీల్దారు బ్రహ్మం, సర్వే సిబ్బంది ఉన్నారు.

రాష్ట్రస్థాయి హకీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

రాష్ట్రస్థాయి హకీ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - కర్లపాలెం

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, పోటీ తత్వం అలవడుతుందని హెచ్‌ఎం తోట వెంకటరాజు అన్నారు. మండలంలోని చింతాయపాలెం జెడ్‌పి ఉన్నత పాఠశాల నుండి 68వ రాష్ట్రస్థాయి హకీ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. నెల్లూరు జిల్లాలో ఈ నెల 3 నుండి 5వరకు జరిగే పోటీల్లో అండర్ 14 బాలుర విభాగంలో తోట వెంకట నవీన్, జె రతీష్ రాజ, అండర్ 14 బాలికల విభాగంలో ఎ అక్షిత, షేక్ ఆయుష, అండర్17 బాలకల విభాగంలో కె పావని, ఎ సాయి లక్ష్మి పాల్గొంటారని అన్నారు. పిడి ఎం గోపి పాల్గొన్నారు.

వ్యాసరచన విద్యార్థులకు బహుమతి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా 'సైబర్ నేరాలు' అనే అంశంపై స్థానిక టిఆర్‌ఎస్ ఉన్నత పాఠశాల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఎస్‌ఐ ఎం శివయ్య పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన సయ్యద్ ఆలియా, డొక్కా సాత్వికకు రూ.500, ద్వితీయ స్థానంలో పెరికల గీతిక రూ.300, తృతీయ స్థానంలో షేక్ నాజ్మీ రూ.200 నగదు బహుమతి అందజేశారు. విద్యార్థులను హెచ్‌ఎం సి రామకోటేశ్వరరావు, ఉమామహేశ్వరరావు అభినందించారు.

హామీలు నెరవేర్చేందుకు కట్టుబడిన ప్రభుత్వం

టిడిపి యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టిందని టిడిపి యర్రగొండ పాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. శుక్రవారం యర్రగొండపాలెం పట్టణంలోని చైతన్యనగర్‌లో సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మొదటగా పెన్షన్ పెంపు అమలు చేసిందన్నారు. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని అమలు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహశీల్దార్ నలగాటి మల్లికార్జుననాయుడు, ఈఓఆర్డీ ఈదుల రాజశేఖర్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, నాయకులు మంత్రు నాయక్, మెడబలిమి అచ్యుతారావు, కంచర్ల సత్యనారాయణగౌడ్, షేక్ మస్తాన్‌వలీ, షేక్ వలీ, దొంత వెంకట్రావుగౌడ్ పాల్గొన్నారు.

సిలిండర్ అందజేస్తున్న ఎరిక్షన్‌బాబు

పుల్లలచెరువు: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో హామీ లో భాగంగా మహిళలకు దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ ఇస్తామని హామీ ఇచ్చారని టిడిపి మండల కన్వీనర్ పయ్యావుల ప్రసాద్ అన్నారు. దానిలో భాగంగా శుక్రవారం మండల పరిషత్ అభివద్ధి కార్యాలయ ఆవరణలో ఆయన మాట్లాడారు. మహిళలకు దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల ఎన్నికలలో హామీలు భాగమేనని అన్నారు. కార్యక్రమంలో మండల అభివద్ధి అధికారి వసంత రావు నాయక్, తాసిల్దార్ నయాన్ అహ్మద్, ఎస్సై సంపత్ కుమార్ పాల్గొన్నారు.

సుందరీకరణ పనులు పరిశీలన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగర సుందరీకరణ పనులలో భాగంగా నగరంలోని డివైడర్ల మధ్యలో మొక్కలు నాటడం, డివైడర్లకు రంగులు, పెయింటింగ్‌లు వేసే పనులు ప్రారంభ మయ్యాయి. ఈ పనులను కార్పొరేషన్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు. సంఘమిత్ర హాస్పిటల్ జంక్షన్ వద్ద ఉన్న కాసు బ్రహ్మానంద రెడ్డి విగ్రహం నుండి ప్రకాశం భవన్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు డివైడర్లకు జరుగుతున్న సుందరీకరణ పనులు ఆయన పరిశీలించారు. కాంట్రాక్టర్‌కు తగు సూచనలు ఇచ్చారు. నగరంలోని ప్రధాన రోడ్ల డివైడర్లను కూడా అతి త్వరలో మరింత సుందరంగా తీర్చిదిద్దుతామని కమిషనర్ ఈ సందర్భంగా తెలిపారు. కమిషనర్ వెంట కార్పొరేషన్ ఇంజనీర్ చంద్రయ్య, డిఈఈ పద్మజ, ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది ఉన్నారు.

పనులను పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

మాట్లాడుతున్న నార్నె వెంకటసుబ్బయ్య

హేతువాద సంఘం

మహాసభలను జయప్రదం చేయండి

- 9, 10 తేదీల్లో ఒంగోలులో నిర్వహణ
- రాష్ట్ర అధ్యక్షులు నార్నె వెంకటసుబ్బయ్య

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

హేతువాద సంఘం మహాసభలు ఈ నెల 9, 10 తేదీల్లో ఒంగోలు మల్లయ్య లింగం భవన్‌లో జరుగుతాయని, వాటిని జయప్రదం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు నార్నె వెంకట సుబ్బయ్య తెలిపారు. స్థానిక మల్లయ్య లింగం భవన్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో నార్నె వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ తరతరాలుగా సమాజంలో పాతుకు పోయిన మూఢనమ్మకాలను నిర్మూలించడానికి దశాబ్దాలుగా ఏపీ హేతువాద సంఘం నిరంతరం కషి చేస్తుందన్నారు. ప్రస్తుత పాలకులు మతాన్ని భుజానఎత్తుకుని లౌకిక వాదాన్ని మంటగలుపుతున్నారన్నారు. ఇటువంటి ప్రత్యేక పరిస్థితుల్లో హేతువాద భావజాల ఆవశ్యకత మరింత పెరిగిందన్నారు. అందులో భాగంగానే ఈ మహాసభలలో శాస్త్రీయ అవగాహనలో నిష్ణాతులైన వక్తలతో ప్రసంగాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీనియర్ పాత్రికేయులు కె.శ్రీనివాస్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముప్పాళ్ళ సుబ్బారావు, మానవ వికాస వేదిక అధ్యక్షులు బి. సాంబశివరావు, ప్రొఫెసర్ కొడాలి శ్రీనివాస్, విజ్ఞాన దర్శిని అధ్యక్షులు రమేష్, నాస్తిక కేంద్రం డాక్టర్ సమరం, డాక్టర్ బీరం సుందరరావు వంటి మేధావులు వివిద అంశాలపై ప్రసంగిస్తారన్నారు. హేతువాద సంఘం రాష్ట్ర మహాసభలలో మేధావులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో విశ్రాంత న్యాయమూర్తి వంగవోలు నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు ఉప్పుటూరి ప్రకాశ రావు, ప్రకాశం జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎంకె బేగ్, నేచర్, రంగారెడ్డి, నజీర్, చందు పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో యర్రగొండపాలెం పట్టణంలో శుక్రవారం ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు, జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ జాతీయ నాయకులు దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం ప్రెసిడెంట్ రెడ్డి నరసింహారావు, సెక్రటరీ పొట్టి రవికుమార్, ట్రెజరర్ కనుమర్ల పూడి రామాంజనేయులు, అదనపు సెక్రటరీ భవనాశి విజయ బ్రహ్మం, ఆర్య సంఘం అధ్యక్షులు సూరె ప్రసాదు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న దృశ్యం

కొనసాగుతున్న ఉచిత అన్నదానం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరం, లాయర్‌పేట డొక్కా సీతమ్మ సర్కిల్‌లో ఉచిత అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది. శుక్రవారం నాటికి ఉచిత అన్నదాన కార్యక్రమం 107 రోజుకి చేరుకుంది. క్రవారం జరిగిన అన్నదాన కార్యక్రమంలో నిర్వాహకుడు జడ బాలనాగేంద్ర యాదవ్ మాట్లాడుతూ గత 107 రోజులుగా ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిరాటంకంగా కొనసాగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పార్శ కోటయ్య, కోట సుధాకర్, కిరణ్, జడ బాలనాగేంద్ర యాదవ్ మిత్ర బృందం పాల్గొన్నారు.

మీ సేవలు చిరస్మరణీయం

- కుటుంబసభ్యులతో ఆహ్లాదకరంగా గడపండి..
- ఉద్యోగ విరమణ చేసిన ఎస్ఐలకు ఎస్పీ సత్కారం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పోలీస్ శాఖకు అందించిన సేవలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ తుషార్‌డూడి ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను కొనియాడారు. ఉద్యోగ విరమణ పొందిన బి.వెంకటేశ్వర్లు, బి.మాణిక్య రావు ఎస్ఐలను జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో ఎస్పీ పూలమాల వేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నదన్నారు. ప్రజలకు నేరుగా సేవలు అందించడం పోలీసు ఉద్యోగంలోనే జరుగుతుందన్నారు. అలాంటి ఉద్యోగంలో మనం చేరడం చాలా గొప్ప అదష్టంగా భావించలన్నారు. సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో, బాధ్యతయుతంగా విధులు నిర్వహించి, ఉద్యోగ విరమణ పొందడం అభినందనీయమన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆహ్లాదకరంగా గడపాలని, ఆరోగ్యంపై ప్రత్యేక దష్టి సారించాలని సూచించారు. వారి కుటుంబసభ్యులతో మాట్లాడి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఎటువంటి సమస్య వచ్చినా నేరుగా కలవవచ్చని, సహాయం చేసేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారుల సమక్షంలో ఉద్యోగ విరమణ పొందిన ఇద్దరు ఎస్ఐలకు పూలమాల వేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్ఐ డి.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

రిటైర్ అయిన ఎస్ఐలను సత్కరిస్తున్న ఎస్పీ తుషార్ డూడీ

చెంచు గిరిజనులకు అవగాహన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల మండలంలోని చింతల చెంచు గూడెంలో శుక్రవారం ఐటిడిఎస్, ల్యాంప్స్, నివేదిత రూరల్ డెవలప్మెంట్ సొసైటీ సంయుక్తంగా సర్పంచి వెంకటయ్య అధ్యక్షతన శుక్రవారం ప్రధానమంత్రి ఆదివాసీ గ్రామ యోజన పథకం పట్ల అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. నివేదిత రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ బి కళావతి మాట్లాడుతూ ఆ పథకంలో చింతల గూడెం ఎంపికైన సందర్భంగా గూడెం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగార్జునసింగ్, వెల్ఫేర్ అసిస్టెంట్ బకర్ సిద్దిక్ పాల్గొన్నారు.

ఒంగోలులో

ఎల్ఐసిఏఓఐ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు

- 11, 12 తేదీల్లో నిర్వహణ
- పెండింగ్ డిమాండ్ల సాధనకు దశలవారీ ఉద్యమం
- రాష్ట్ర కౌన్సిల్ జయప్రదం చేయాలని బెజవాడ శివయ్య పిలుపు

మాట్లాడుతున్న బెజవాడ శివయ్య

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

'ఎల్ఐసిని కాపాడాలి, ఏజెంట్లను రక్షించాలి' నినాదంతో ఏర్పడిన ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసిఏఓఐ) రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను ఈ నెల 11, 12 తేదీలలో ఒంగోలులో నిర్వహిస్తున్నట్లు యూనియన్ నెల్లూరు డివిజన్ అధ్యక్షులు బెజవాడ శివయ్య తెలిపారు. ఒంగోలు సిఐటియు జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగిన పాత్రికేయుల సమావేశంలో బెజవాడ శివయ్య మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం, ఐఆర్‌డిఐ ఇన్సూరెన్స్ రంగంలో అనేక మార్పులను తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాయన్నారు. ఈ మార్పులతో ఎల్ఐసికి, ఏజెంట్లకు అనేక నష్టాలు జరుగుతాయని పేర్కొన్నారు. వీటికి వ్యతిరేకంగా, ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం చేపట్టాల్సిన కార్యాచరణను రూపొందించడం కోసం ఈ నెల 11, 12 తేదీలలో రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను ఒంగోలులో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశాల నిర్వహణకు ఏజెంట్లు, ఎల్ఐసి సిబ్బంది, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, పాలసీదారులు, శ్రేయోభిలాషులు, దాతలు వారి వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అక్టోబర్ 22న ఎల్ఐసి యాజమాన్యం యూనియన్ నేతలతో చర్చలు జరిపిందన్నారు. ఏజెంట్ల నుండి కమిషన్ రికవరీ చేసే "క్లా బ్యాక్ ఆఫ్ కమిషన్" నిబంధన తొలగించాలని కోరగా ఆ నిబంధనను అమలు చేసే ఉద్దేశం లేదని ఎల్ఐసి యాజమాన్యం హామీ ఇచ్చిందన్నారు. ఇప్పటివరకు క్లబ్ ఏజెంట్లకు మాత్రమే మెడిక్లెయిమ్ సౌకర్యం ఉండగా ఇక నుండి క్లబ్‌తో సంబంధం లేకుండా ఏజెంట్లు అందరికీ వారి కుటుంబ సభ్యులకు 2 లక్షల మెడిక్లెయిమ్ ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించిందన్నారు. ఏజెంట్స్ గ్రూప్ ఇన్సూరెన్స్ ఇప్పటివరకు 69 సంవత్సరాల వరకే అమలు చేస్తున్నారని, ఏజెన్సీ ఫోర్స్‌లో ఉన్నంతకాలం లేదా ఏజెంట్ జీవించినంత కాలం అమలు చేయాలని కోరగా 69 సంవత్సరాలు నుండి 85 సంవత్సరాలకు పెంచుతామని యాజమాన్యం హామీ ఇచ్చిందన్నారు. ఏజెంట్ల సంక్షేమం కోసం పెన్షన్ అమలు చేయాలని కోరగా గతంలో ప్రతిపాదించిన "సంవర్ధన్ పెన్షన్ స్కీమ్" ను సవరించి పెన్షన్ స్కీం అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. పెండింగ్ డిమాండ్ల పరిష్కారం కోసం దశలవారీ ఉద్యమాన్ని చేపడుతున్నామన్నారు. ఈనెల 10 నుంచి డిసెంబర్ 10 వరకు అన్ని డివిజన్ కేంద్రాలలో ధర్నాలు చేపడతామన్నారు. డిసెంబర్ 20న కోటి సంతకాలు సేకరిస్తామని, శీతాకాల సమావేశాలు ప్రారంభానికి ముందుకు పార్లమెంట్ సభ్యులకు వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. 2025 ఫిబ్రవరి 11న పార్లమెంట్‌ను ముట్టడించాలని యూనియన్ జాతీయ కమిటీ తీర్మానించిందన్నారు. యాజమాన్యం ఇచ్చిన హామీలు, పెండింగ్ డిమాండ్ల పరిష్కారం కోసం భవిష్యత్తులో నిర్వహించబోయే కార్యాచరణపై చర్చించేందుకు జరుగుతున్న కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, యూనియన్ సీనియర్ నాయకులు కె.బాలచంద్రం, డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.వెంకట్రావు, బ్రాంచ్ నాయకులు బి. వెంకట రమణయ్య, యం.తిరుపతి నాయుడు పాల్గొన్నారు.

నజీర్‌కు ప్రశంసా పత్రం అందిస్తున్న నిర్వాహకులు

బాడీ బిల్డింగ్ పోటీల్లో బాపట్ల వాసి నజీర్ ప్రతిభ

ప్రజాశక్తి - బాపట్ల

విజయనగరం జిల్లా ఆనంద గజపతిరాజు స్టేడియంలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి మిస్టర్ ఆంధ్ర బాడీ బిల్డింగ్ పోటీల్లో బాపట్లకు చెందిన 62ఏళ్ళ షేక్ నజీర్ మాస్టర్స్ విభాగంలో 4వ స్థానం సాధించినట్లు బాడీ బిల్డింగ్ అసోసియేషన్ నిర్వాహకులు తెలిపారు. నజీర్‌ను ప్రశంసా పత్రం, జ్ఞాపికతో సత్కరించినట్లు తెలిపారు. వయసు పైబడుతున్నా షేక్ నజీర్ శరీర దృఢత్వం పట్ల చూపుతున్న శ్రద్ధ, పట్టుదలను ప్రతి ఒక్కరూ అలవర్చుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అభినందించారు.

సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలి

ప్రజాశక్తి - ముండ్లమూరు

రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచితే ఉద్యమం తప్పదని, సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని సిపిఐ దర్శి నియోజకవర్గ కార్యదర్శి మాడపాకుల రమేష్ బాబు అన్నారు. మండలంలోని మారెళ్ళలో మట్టా సుబ్బారెడ్డి భవనంలో దాకా కన్నారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యావసరాలు, పెట్రోల్ ధరలు పెరిగి ప్రజలు అల్లాడుతుంటే సర్దుబాటు చార్జీల పేరుతో విద్యుత్ చార్జీలు పెంచడం సమంజసం కాదని అన్నారు. ఎన్నికలకు ముందు విద్యుత్ చార్జీలు పెంచబోమని ఇచ్చిన మాటపై నిలబడాలని కోరారు. సిపిఐ సీనియర్ నాయకులు బోడాల వీరాంజనేయులు, జూపల్లి కోటేశ్వరరావు, ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆర్ కరుణానిధి, ఎర్రిబోయిన కోటయ్య, మట్ట మహాలక్ష్మమ్మ, సుంకర సుజాత పాల్గొన్నారు.

భావ కవిత్వ రంగంలో దేవులపల్లి

ప్రజాశక్తి - బాపట్ల

తెలుగుభావ కవిత్వ రంగంలో దేవులపల్లి కృష్ణశాస్త్రి ఒక అధ్యాయయని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అన్నారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి 127వ జయంతి సందర్భంగా పట్టణంలోని జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో దేవులపల్లి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. వర్మ మాట్లాడుతూ దేవులపల్లి రచించిన కృష్ణపక్షం, ఊర్వశి, అమృత వీణ వంటి రచనలు బహుళ ప్రచారం పొందాయని అన్నారు. మల్లీశ్వరి సినిమా ద్వారా సినీ రంగ ప్రవేశం చేసిన దేవులపల్లి కళా ప్రపూర్ణ, పద్మ భూషణ్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు అందుకున్నారని అన్నారు. మద్రి మాల్యాద్రిరావు, ఆదం షఫీ, ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, కె కాశీదాసు, పువ్వాడ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాలువ ఆక్రమణ తొలగించాలి

ప్రజాశక్తి - చెరుకుపల్లి

పరిశీలిస్తున్న అధికారులు

మండల కేంద్రమైన చెరుకుపల్లిలో మురుగు కాలువ ఆక్రమించి పక్కనే ఉన్న స్థలానికి చెందిన వ్యక్తులు వంతెన నిర్మాణాన్ని చేపడు తున్నారు. వంతెన పేరుతో ఆక్రమణలు తొలగించాలని సమీప పొలాల రైతులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. డ్రైనేజ్ డిఈ పి వీరయ్య, జెఇ కళ్యాణ్ శుక్రవారం పరిశీలించారు. వంతెన నిర్మాణానికున్న అనుమతుల వివరాలు తెలుసుకున్నారు. వారం రోజుల్లో తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాలువపై నిర్మాణాలు చేపడితే వర్షాలు వచ్చినప్పుడు తమ పొలాలకు ముంపు ఏర్పడుతుందని రైతులు తెలిపారు. ఈ కారణంగా 1500 ఎకరాల్లో పంట నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణాన్ని తొలగించి పంట పొలాలు కాపాడాలని కోరారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు ఎంఆర్‌కె మూర్తి, మల్లాది రామకృష్ణ పాల్గొన్నారు.

పేదలకు ఆసరాగాఎన్టీఆర్ భరోసా పెన్షన్లు

ప్రజాశక్తి - కారంచేడు

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం నిరుపేదలకు కొండంత అండగా నిలుస్తుందని కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. స్థానిక అంబేద్కర్ కాలనీలో లబ్ధిదారు లకు పింఛన్ నగదును ఆయన శుక్రవారం అందజేశారు. పేదలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుం దని చెప్పారు. జిల్లాలో 2,29,635 మంది లబ్ధిదారులకు రూ.95.61 కోట్ల నిధులు ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు. లబ్ధిదారులు పింఛన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చీరాల ఆర్డీఓ చంద్రశేఖర్ నాయుడు, ప్రత్యేక అధికారి శ్యాం సన్, తహశీల్దారు జి అనిత, ఎంపిడిఒ నేతాజీ పాల్గొన్నారు.

పంగులూరు : పెన్షన్లను లబ్ధిదారులకు సకాలంలో చేర్చాలని మండల ప్రత్యేకాధికారి కె రామ్ బాలాజీరెడ్డి కోరారు. మండలంలో పెన్షన్ల పంపిణీని ఆయన శుక్రవారం పరిశీలించారు. పంగులూరు సచివాలయంలో కొంత మందికి ఆయన పెన్షన్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కె స్వరూపారాణి, పంచాయతీ సెక్రటరీ బి రాంబాబు పాల్గొన్నారు.

యద్దనపూడి : మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్స్ శుక్రవారం పంపిణీ చేశారు. మండలంలో 90శాతం పెన్షన్లు పంపిణీ చేసినట్లు

కారంచేడులో పెన్షన్ పంపిణీ చేస్తున్న కలెక్టర్ జెవి మురళి

ఎంపిడిఒ జావేద్ తెలిపారు. ఉదయం కొంత సమయం సర్వర్ పనిచేయలేదని ఆ తరువాత పనిచేసిందని తెలిపారు. కార్యక్రమంలో పంచాయితీ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 98శాతం పంపిణీ చేసినట్లు ఎంఎంపిడిఒ ఎస్‌వి రమణ తెలిపారు. ఐలవరం, భట్టిప్రోలు, పెదలంక తదితర గ్రామాల్లో పెన్షన్ పంపిణీని ఆమె పరిశీలించారు. ఆమెవెంట ఈఓపిఆర్డి ఊహారాణి, కార్యదర్శులు ఉన్నారు.

చెరుకుపల్లి : మండలంలో 95శాతం పెన్షన్ల పంపిణీ చేసినట్లు ఎంపిడిఒ షేక్ మహబూబ్‌సుభాని తెలిపారు. స్కిల్ డెవలప్మెంట్ జిల్లా అధికారి పి ప్రణయ్, ఈఓపీఆర్డీ శ్రీనివాసన్ పెన్షన్ల పంపిణీని పర్యవేక్షించారు.

ఆంధ్ర అవతరణలో బాపట్ల ప్రముఖపాత్ర

తెలుగు తల్లి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నిర్వాహకులు

ప్రజాశక్తి - బాపట్ల

ఆంధ్ర రాష్ట్ర అవతరణలో బాపట్ల అద్వితీయ పాత్ర పోషించిందని ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు. 68వ ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం సందర్భంగా ఫోరం ఆధ్వర్యంలో టౌన్ హాలు ప్రాంగణంలో తెలుగు తల్లి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. సాయిబాబా మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్ర వాదనకు బాపట్లలోనే బీజం పడిందన్నారు. తెలుగువారి సమైక్యతకు, అస్తిత్వానికి బాపట్ల పునాదిగా నిలిచిందన్నారు. ఆంధ్రోద్యమానికి ఆయువు పట్టుగా భాసిల్లిందని అన్నారు. ఆంధ్రాభిన వెల్లువ ఝరులు ప్రవహింపజేశారని తెలిపారు. 'చెయ్యెత్తి జై కొట్టు తెలుగోడా' అంటూ భుజం తట్టారని అన్నారు. చివరకు అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణతో ఆంధ్రరాష్ట్రం సిద్ధించిందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్నార్టి డిఇఒ జి వెంకటేశ్వర్లు, ఎస్‌ఎంజి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అద్దంకి : ఆంధ్ర రాష్ట్ర అవతరణ సందర్భంగా పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం, పొట్టి శ్రీరాములు సంఘం ఆధ్వర్యంలో పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో వి కోటేశ్వరరావు, కె శ్రీనివాస్ కుమార్, టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వేటపాలెం : పుర ప్రముఖులు, పట్టభద్రుల సంఘం, వాసవీ, వనిత, వైష్ణవి క్లబ్ ఆధ్వర్యంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సున్నా శివప్రసాదరావు, ప్రత్తి వెంకట సుబ్బారావు, గాయత్రి, శనగపల్లి మోహనకృష్ణ, పేర్ల నాని, చుండూరు శ్రీనివాసరావు, కట్టా నతానియేలు, పుటుకూరి శ్రీమన్నారాయణ, గోడవర్తి గణేష్ బాబు, గుగ్గిలం శ్రీహరి, కరణం మురళీ కృష్ణ, బండారు శ్రీనివాసరావు, నిరంజన్, సతీష్, రావి మస్తాన్ రెడ్డి, పూల శ్రీనివాసరావు, రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

వేటపాలెంలో అమరజీవికి నివాళి అర్పిస్తున్న ఆర్యవైశ్యులు

అండర్ పాస్ ఏర్పాటుకు సిద్ధమైన అధికారులు

చొరవ చూపిన ఎంఎల్ఎ ఏలూరికి గ్రామస్తుల కృతజ్ఞతలు

ప్రజాశక్తి -మార్టూరు రూరల్

మండలంలోని రాజుపాలెం క్రాస్ రోడ్డు, జొన్నతాళి క్రాస్ రోడ్ వద్ద జాతీయ రహదారి దాటే క్రమంలో అనేక ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయి. అండర్ పాస్ నిర్మించాలని ప్రజలు అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టిన చర్యలు మాత్రం శూన్యం. టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు దృష్టికి స్థానిక ప్రజలు తీసుకెళ్లారు. అండర్ పాస్ లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. స్పందించిన ఎంఎల్ఎ ఏలూరి సాంబశివరావు వెంటనే హైవే అధికారులతో చర్చించారు. అండర్ పాస్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత వివరించారు. హైవే అథారిటీస్ ఆఫ్ ఇండియా అధికారులు విజయవాడ నుండి ఒంగోలు మధ్య జాతీయ రహదారిపై రాజుపాలెం క్రాస్ రోడ్డు, జొన్న తాళి క్రాస్ రోడ్డు వద్ద అండర్ పాస్ నిర్మాణానికి రూ.5.66కోట్ల నిధులు మంజూరు చేశారు. దీనిపై టిడిపి అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు ఎమ్మెల్యే ఏలూరికి కృతజ్ఞతలు తెలిపారు. పనులకు టెండర్ల

సమావేశంలో టిడిపి అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు

ప్రక్రియ పూర్తి చేశారని తెలిపారు. చిన్నపాటి వర్షాలకు మార్టూరు, కొనంకి ప్రధాన కూడలి హైవే వద్ద వర్షపు నీరు నిలుస్తుందని, ఆ సమస్య పరిష్కరించాలని కోరారు. హైవే అధికారులు ఈ రెండు ప్రాంతాల్లో పర్యటించి డ్రైనేజీ సమస్య పరిష్కరిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిడిపి పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఆదినారాయణ, కామినేని జనార్దన్, అబ్దుల్ రజాక్, సింగయ్య, కాకోలు వెంకటేశ్వర్లు, కె శ్రీనివాసరావు, షేక్ మస్తాన్ వలీ, ఆంజనేయులు పాల్గొన్నారు.

9న చలో గుంటూరు

ప్రజాశక్తి - పర్చూరు

నవంబర్ 9న ఎసి కళాశాల ప్రాంగణంలో జరగనున్న మోడల్ అసోసియేషన్ ఆఫ్ దళిత్ ఎంప్లాయిస్ (మేడ్) రాష్ట్ర 7వ మహాసభకు దళిత ఉద్యోగస్తులు గుంటూరుకు తరలిరావాలని రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ కోరారు. పర్చూరు పర్యటనకు వచ్చిన ఆయన స్థానిక బొమ్మల సెంటర్లోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గద్దల రామదాసు, సంస్థ ప్రతినిధులు పి పూర్ణయ్య, ఆర్ సుబ్బారావు, ఎం బాలకోటయ్య, లక్కపోగు సుమన్, సూరిపాకల అనిల్, రేటూరి ఏసోబు, తమ్ములూరి అశోక్ పాల్గొన్నారు.

చీరాల : నవంబర్ 9న చీరాలలో జరుగు మాల, దళిత సంఘాల ప్రతినిధులు సమావేశం జయప్రదం చేయాలని మాలభేరి జాతీయ యువజన అధ్యక్షులు డాక్టర్ చప్పిడి ప్రియతమ్ తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ దళిత మహాసభ అధ్యక్షులు మాచవరపు జూలియన్ అధ్యక్షతన జరుగుతుంది అన్నారు.

టిడిపి సభ్యత్వ కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - పర్చూరు

తెలుగుదేశం సభ్యత్వ నమోదు కేంద్రాన్ని మండలంలోని నూతలపాడులో ఆంధ్ర ప్రగతి బ్యాంకు ప్రక్కన టిడిపి నాయకులు విన్నకోట సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. టిడిపి సభ్యత్వం నమోదు చేసుకున్న వారికి భీమా పథకం వర్తిస్తుందని తెలిపారు. ఈ కేంద్రంలో 250మంది సభ్యులు సభ్యత్వం నమోదు చేసుకున్నట్లు సతీష్ తెలిపారు. కేంద్రానికి వచ్చి నమోదు చేయటమే కాక ఆన్లైన్లో మరొక 300 వరకు నమోదైనట్లు తెలిపారు. ఎస్‌కె బాజీ, ఎ రామసుబ్బారావు, ఉప్పు రామారావు, వి సతీష్ పాల్గొన్నారు.

పాఠశాలల తనిఖీ

ప్రజాశక్తి - పర్చూరు

స్థానిక ప్రయివేటు పాఠశాలలను ఉప విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు ఆకస్మికంగా శారదా హైస్కూల్, ఆక్స్‌ఫర్డ్ పాఠశాల, శాతవాహన హైస్కూళ్ళను తనిఖీ చేశారు. ఆన్‌లైన్లో విద్యార్థుల పేర్లు నమోదు ప్రక్రియ ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (అపార్) గురించి పాఠశాల డైరెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఆన్‌లైన్లో విద్యార్థుల పేర్ల నమోదు వేగవంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఇఓ వెంకట రామయ్య, శాతవాహన స్కూల్ డైరెక్టర్ అనురంజని పాల్గొన్నారు.

బీచ్ ప్రవేశ రుసుం ప్రజాభిప్రాయ సేకరణ మాత్రమే..

ప్రజాశక్తి - బాపట్ల

సూర్యలంక బీచ్ వద్ద సముద్ర స్నానాలకు వచ్చే భక్తుల ప్రవేశానికి రూ.20 వసూలు నిర్ణయం కేవలం ప్రజాభిప్రాయ సేకరణ మాత్రమేనని శాసనసభ్యులు వేగేశ నరేంద్ర వర్మ తెలిపారు. దీపావళి సందర్భంగా ఇటీవల వరదల కారణంగా విజయవాడలో పారిశుధ్య పనులు నిర్వహించిన బాపట్ల మున్సిపల్ పారిశుధ్య సిబ్బందికి ఒక్కొక్కరికి రూ.5వేల పారితోషికం అందజే సిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం లో ప్రజలందరి నిర్ణయాలే ఉంటాయని అన్నారు. రూ.20 వసూలు చేసి సూర్యలంక బీచ్‌లో వసతుల కల్పన కోసం ప్రజల సూచనలు, సలహాలు అడిగామని అన్నారు. 92 మంది మున్సిపల్ సిబ్బందికి రూ.4.60 లక్షల నగదు అందజేశారు. అనంతరం సూర్యలంక బీచ్ సందర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి, సానిటరీ ఇన్స్‌పెక్టర్ సిహెచ్ కరుణ, డి శ్రీనివాసరావు, మెరైన్ ఎస్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పారిశుధ్యం కోసం ప్రత్యేక సిబ్బంది

ప్రజాశక్తి - బాపట్ల

కార్తీక మాసం ప్రారంభం కావడంతో సూర్యలంక బీచ్‌లో పారిశుధ్య పనులకు ప్రత్యేక సిబ్బందిని నియమించినట్లు కమిషనర్ జి రఘురామిరెడ్డి తెలిపారు. సూర్యలంకలో పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. కార్తీక మాసంలో సముద్ర స్నానాలకు వచ్చే పర్యాటకులకు చెత్త సమస్యలు లేకుండా చర్యలు చేపట్టామని అన్నారు. బీచ్‌ను విభాగాలుగా విభజించి ఎక్కడికక్కడే శుభ్రపరిచేందుకు సిబ్బందిని ఏర్పాటు చేశామని అన్నారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్లు సిహెచ్ కరుణ, డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎఐటియుసి పతాకం ఆవిష్కరిస్తున్న నాయకులు

హక్కుల కోసం ఐక్య పోరాటాలు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కార్మికులు తమ హక్కుల పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఎపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ పేర్కొన్నారు. ఎఐటియుసి 105 వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా స్థానిక ఎఐటియుసి కార్యాలయం వద్ద ఎఐటియుసి పతాకాన్ని ఎఐటియుసి నియోజకవర్గ అధ్యక్షులు బండారు శ్రీనివాసరావు శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు వి శ్రీనివాసరావు, ఒబులశెట్టి రమేష్, వంగర శ్రీనివాసరావు, అమ్రేష్ పాల్గొన్నారు.

డిఎంహెచ్ఒ తనిఖీ

ప్రజాశక్తి - యద్ధనపూడి

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ విజయమ్మ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామాల్లో ప్రజలుకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంచాలని చెప్పారు. యనమదల గ్రామ సబ్ సెంటర్‌ను పరిశీలించి సింబ్బందికి సూచనలు చేశారు. జాగార్లమూడి గ్రామంలో ఫ్రై డే డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించారు. వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో యద్ధనపూడి వైద్యాధికారి డాక్టర్ శ్రీహర్ష, సిహెచ్ఒ ప్రసాద్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

దళితుడి ఆత్మహత్యకు కారకులను అరెస్టు చేయాలి

ప్రజాశక్తి అద్దంకి

బల్లికురవ మండలం జమ్మలమడక గ్రామానికి చెందిన దళితుడు చింతల శ్రీను ఆత్మహత్యకు కారుకులను అరెస్టు చేయాలని ప్రజాసంఘాలు నాయకులు డిమాండ్ చేశారు. చింత శ్రీను అక్టోబర్ 21న పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేసుకొని చికిత్స పొందుతూ అక్టోబర్ 28న మృతి చెందినట్లు దళిత సంఘాల నాయకులు పేర్కొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్, ఇతర ప్రజా సంఘాల నాయకులు బి రూపేష్, తంగిరాల వెంకటేశ్వర్లు, ఎం జోసెఫ్, ఏబేలు బాధిత కుటుంబ సభ్యులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వేధింపులు పెరిగాయని పేర్కొన్నారు. ఈ అవమానం భరించలేక ఈ విషయాన్ని సెల్ఫీ వీడియో ద్వారా తెలియజేశారని అన్నారు. ఆత్మహత్యకు కారకులైన మన్నేపల్లి రామ్మూర్తిరావు, ముంద్రు వెంకటేశ్వర్లు, అన్నదమ్ములు పెద్దబ్బాయి, పరిమి పెద్ద సుబ్బారావు, ఇతరులను విచారించి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. చింతల శీను కుటుంబానికి రూ.10లక్షల నష్టపరిహారం అందించా లని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఉద్యమం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

జూదరుల అరెస్టు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని పల్లికోనలో కోడిపందాలు, పేకాట ఆడుతున్న స్థావరాలపై ఎస్ఐ ఎం శివయ్య శుక్రవారం దాడులు చేశారు. కోడిపందాలు ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకుని రూ.3వేల నగదు, పేకాట ఆడుతున్న స్థావరాలపై దాడి చేసి మరో 8మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద రూ.2270 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

3న రెగ్యులర్ మెడికల్ క్యాంప్

ప్రజాశక్తి - రేపల్లె

ఈ నెల 3న ఆదివారం రెగ్యులర్ మెడికల్ క్యాంపు జరుగుతుందని కన్వీనర్ డాక్టర్ వసంతం వీర రాఘవయ్య తెలిపారు. స్థానిక గుత్తికొండ లక్ష్మీనారాయణ కళ్యాణ మండపం నందు డాక్టర్ జి గోపాలం శివన్నారాయణ, డాక్టర్ జి వెంకట మహేష్ కుమార్, డాక్టర్ వంశీకృష్ణారెడ్డి వైద్య పరీక్షలు నిర్వహించి తక్కువ ధరకు మందులు అందజేస్తారని తెలిపారు.

శిథిలావస్థలో తహశీల్దారు కార్యాలయం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

తహశీల్దారు కార్యాలయానికి పగుళ్లు ఇచ్చిన గోడలు

తహశీల్దారు కార్యాలయం శిథిలావస్థకు చేరింది. గోడలు పగుళ్లిచ్చి ఏ సమయంలో ఎలాంటి ఉపద్రవం సంభవిస్తుందోనని అధికారులను ఆందోళనకు గురి చేస్తుంది. గ్రామానికి చెందిన మద్దులకు గిరిరావు కుమారులు ఈ స్థలాన్ని తహశీల్దారు, మండల పరిషత్ కార్యాలయాలకు దానంగా అందించారు. దీనిలో 1999లో నూతన భవనాలు నిర్మించి కార్యకలాపాలు చేపట్టారు. ఈ ప్రాంగణం ప్రస్తుతం లోతట్టు ప్రాంతంగా మారింది. భట్టిప్రోలు, వెల్లటూరు రహదారి ప్రక్కనున్న ఈ స్థలం కంటే అంచలంచెలుగా అభివృద్ధి చెందిన ఈ రహదారి మేరకు కావడంతో కార్యాలయం పల్లపు ప్రాంతంగా మారి రహదారిపై నుండి వర్షపు నీరు కార్యాలయంలోనికి ప్రవేశిస్తుంది. దీని వలన కార్యాలయంలో పనిచేసే అధికారులకు, ప్రజలకు వర్షాల సమయంలో తీవ్ర ఆటంకంగా మారింది. తహశీల్దారు కార్యాలయం మరింత లోతట్టు ప్రాంతంగా మారటమే కాక భావన పునాదులు పగుళ్లిచ్చి ప్రమాద భరితంగా మారింది. కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో అధికారులు బిక్కు, బిక్కుమంటూ పాలన కొనసాగించాల్సి వస్తుందని వాపోతున్నారు. రికార్డులు భద్రపర్చడానికున్న గదులు చాలక పోవడంతో అనేక రకాల అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంపిడిఒ కార్యాలయ గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు ఫస్ట్ ఫ్లోర్ కూడా ఆనాడే నిర్మించి కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. నూతన కూటమి ప్రభుత్వం దృష్టి సారించి తహశీల్దారు కార్యాలయం స్థానంలో నూతన భవనం ఏర్పాటు చేసుకోవడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపి నిధులు మంజూరు చేస్తే నూతన భవనం ఏర్పడే అవకాశం ఉందని ప్రజలు భావిస్తున్నారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి తగిన చర్యలు చేపట్టి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరుకు చేసి భవన నిర్మాణాన్ని చేపట్టాలని కోరుతున్నారు.

అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు

ప్రజాశక్తి - చీరాల

వివరాలు వెల్లడిస్తున్న రూరల్ సిఐ శేషగిరిరావు

వివిధ జిల్లాల్లో పంట పొలాలలో వాటర్ మోటర్లు చోరీకి పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. మండలంలోని ఈపురిపాలెం పోలీసు స్టేషన్లో ఎస్ఐ శివ కుమార్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రూరల్ సిఐ శేషగిరిరావు వివరాలు వెల్లడించారు. మండలంలోని తోటవారిపాలెం, కృపానగర్‌కు చెందిన బుద్ధాపు కిషోర్, దాసరి రాంబాబు మరి కొందరు చెడు వ్యసనాలకు బానిసలై ఈజీ మార్గాన్ని ఎంచుకొని రాత్రి వేళలో బొలెరో వాహనంతో బయలుదేరి పంట పొలాల్లోని రైతుల నీటి మోటార్లు, గేదెల దొంగతనాలకు పాల్పడుతున్నారని అన్నారు. ఎస్పీ తుషార్ డూడి ఆదేశాలతో చోరీల ఘటనలు ఛేదించడాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని డిఎస్పి జగదీష్ నాయక్ పర్యవేక్షణలో సిఐ శేషగిరిరావు ఆధ్వర్యంలో ఎస్ఐ శివకుమార్ తన సిబ్బంది రెండు బృందాలుగా ఏర్పడి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. తనకు అందిన సమాచారం మేరకు ఎస్ఐ శివకుమార్ తన సిబ్బందితో కలసి తోటవారిపాలెంలోని కుందేరు కాలువ కల్వర్టు వద్ద ముద్దాయిలను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు. మరి కొందరిని అదుపులోకి తీసుకోవాల్సి ఉందని తెలిపారు. ముద్దాయిల నుండి సుమారు రూ.2.57లక్షలు విలువైన 13 విద్యుత్ నీటి మోటార్లు, 2 గేదెలు, 2 దూడలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముద్దాయిలను అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు తెలిపారు. ముద్దాయిలపై చీరాల 2వ పట్టణం, దర్శి, కర్నూల్, కర్లపాలెం, కొత్తపట్నం తదితర స్టేషన్ల పరిధిలో గతంలో కేసులు నమోదైనట్లు తెలిపారు. కేసును చేదించి ముద్దాయిలను అరెస్టు చేసి సొత్తు స్వాధీనం చేయడంలో ప్రతిభ కనబరిచిన డిఎస్పీ జగదీష్ నాయక్, సిఐ శేషగిరిరావు, ఎస్ఐ శివకుమార్, సిబ్బంది తన్నీరు శ్రీనివాసరావు, అచ్చయ్య, ప్రసాదు, బాలచంద్ర, శ్రీనివాసరావు, నాగార్జున, సుబ్బారావు, కృపారావును ఎస్పీ తుషార్ డూడి అభినందించారు.

కాలనీకి దగ్గరలో మద్యం షాపు వద్దు

ప్రజాశక్తి - పంగులూరు

మద్యం షాపుకు వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న మహిళలు

మద్యం షాపు తమ కాలనీకి వెళ్లే దారిలో పెట్టడానికి తాము అంగీకరించేది లేదని మండలంలోని ముప్పవరం జగనన్న కాలనీ మహిళలు శుక్రవారం ఆందోళన చేశారు. రోడ్డుపై కూర్చుని వాహనాలు నిలిపివేశారు. రేణింగవరం పోలీసు కానిస్టేబుళ్లు వచ్చి సర్ది చెప్పడంతో ఆందోళన విరమించారు. ముప్పవరం గ్రామం నుండి బొమ్మనంపాడు వెళ్లే రోడ్డులో ముప్పవరం, జగనన్న కాలనీకి మధ్యలో ఏర్పాటు చేయబోతున్నారు. రోడ్డు పక్కనే షాపు నిర్మాణం చేస్తున్నారు. అది గమనించిన కాలనీ మహిళలు ఆందోళనకు దిగారు. రోడ్డుపై బైఠాయించారు. వాహనాల పూర్తిగా నిలిపివేశారు. దీంతో రేణింగవరం పోలీసులు అక్కడ మద్యం షాపు ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకుంటామని, ఎస్ఐ సానుకూలంగా ఉన్నారని హామీ ఇవ్వడంతో మహిళలు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో తిరుమలశెట్టి త్రివేణి, తాతా మహాలక్ష్మి, భీమవరపు చంద్రమ్మ, తిరుమలశెట్టి లక్ష్మీ, తన్నీరు బసవమ్మ, కృష్ణవరపు రామాంజమ్మ, బాచిన రాజ్యలక్ష్మి, ఇమ్మడిశెట్టి సుమలత, ఎంవి రమణమ్మ, షేక్ మౌలాబి, కత్తుల సుబ్బులు, చెన్నుపల్లి రామాంజమ్మ పాల్గొన్నారు.

పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

ప్రజాశక్తి - వేమూరు

సిఎం సహాయనిధి చెక్కులు అందజేస్తున్న ఆనందబాబు

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరమని శాసన సభ్యులు నక్క ఆనందబాబు అన్నారు. చుండూరు మండలం మోదుకూరు గ్రామానికి చెందిన ఉయ్యూరు భ్రమరాంబకు రూ.1,71,323, అమృతలూరు మండలం మోపర్రు గ్రామానికి చెందిన కానూరు విజయలక్ష్మికి రూ.20వేల విలువైన చెక్కులను తన క్యాంపు కార్యాలయంలో బాధితుల కుటుంబ సభ్యులకు శుక్రవారం ఆయన అందజేశారు.

జాతీయ రహదారిపై కారు దగ్ధం

ప్రజాశక్తి- పంగులూరు

ఒంగోలు కోర్టు సెంటర్‌లోని కారు షోరూం మేనేజర్ డి శివకుమార్ స్వయంగా నడుపుకుంటూ శుక్రవారం ఉదయం ఒంగోలు నుండి గుంటూరు వైపు కారులో వెళుతున్నాడు. ఉదయం 8:15 గంటల సమయంలో కారు భగవాన్ రాజుపాలెం ఫ్లైఓవర్ దిగుతుండగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల కారులో మంటలు వచ్చాయి. వెంటనే కారు నడుపుతున్న శివకుమార్ రోడ్డు పక్కకు కారును పెట్టి కారు దిగాడు. అద్దంకి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు అదుపు చేశారు. కారులో అతనికి ఎలాంటి ప్రమాదం లేదని హైవే మొబైల్ సిబ్బంది తెలిపారు.

ఇందిరాగాంధీకి నివాళి అర్పిస్తున్న రోటరీ ప్రతినిధులు

ఇందిరా గాంధీకి ఘన నివాళి

ప్రజాశక్తి - అద్దంకి

భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 40వ వర్ధంతి సందర్భంగా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇందిరా నగర్‌లోని ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ ఇందిరా గాంధీ హయాంలో దేశంలో గరీబీ హటావో నినాదంతో భూ సంస్కరణలు, బ్యాంకుల జాతీయకరణ, రాజ భరణాల రద్దు వంటి కార్యక్రమాలతో దేశాన్ని ప్రబల శక్తిగా అభివృద్ధి చేశారని అన్నారు. రోటరీ కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, పిఎల్‌వి నరసింహరావు, కాకర్ల వెంకటేశ్వర్లు, లక్కరాజు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణాకి నేడు శంకుస్థాపన

ప్రజాశక్తి - వేమూరు

మండలంలోని జంపని నుండి పోతుమర్రు మీదుగా మూల్పూరు వరకు మిషన్ పాత్ హెూల్ ఫ్రీ రోడ్డు కాంపెయిన్‌లో భాగంగా ప్యాచ్ వర్క్ నిర్మాణానికి శాసన సభ్యులు నక్క ఆనందబాబు శనివారం శంకుస్థాపన చేయనున్నట్లు క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. వర్క్ నిమిత్తం రూ.20లక్షలు నిధులు మంజూరైనట్లు తెలిపారు.

దాతలిచ్చిన సొమ్ము దుర్వినియోగం

ప్రజాశక్తి - అద్దంకి

సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం రాతి ముఖమండపం నిర్మాణానికి దాతలు ఇచ్చిన సొమ్మును దుర్వినియోగానికి పాల్పడినట్లు దాత, సాఫ్టవేర్ ఉద్యోగి కె అనిల్ దేవాదాయ శాఖ అధికారులకు పిర్యాదు చేశారు. శింగరాయకొండ వరాహ లక్ష్మినరసింహ స్వామి ఆలయ ఉద్యోగి గతంలో డిప్యూషన్‌పై శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో పనిచేశారు. అప్పట్లో స్వామి దర్శనానికి వచ్చిన హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న మనుమళ్ల గ్రామానికి చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి కె అనిల్‌కు రాతి మండ నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించాలని కోరిన, అతని వద్ద రూ.8లక్షల నగదు తీసుకుని రసీదు తర్వాత ఇస్తామని చెప్పిన ఆలయ రికార్డు అసిస్టెంట్ రసీదు ఇవ్వలేదు. డిప్యూటేషన్ ముగిసిన అనంతరం శింగరాయకొండ లక్ష్మినరసింహ స్వామి ఆలయానికి వెళ్లిపోయాడు. అనుమానం వచ్చిన అనిల్ పాత సింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ఇఒకు పిర్యాదు చేశారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - వేటపాలెం

మండలంలోని పందిళ్ళపల్లికి చెందిన గుండుబోయిన పవన్ కళ్యాణ్ ఆచూకీ లభించడం లేదని అందిన పిర్యాదు మేరకు శుక్రవారం స్థానిక స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు. గత గురువారం పర్చూరుకు ఆటో బాడుగకని వెళ్లిన వ్యక్తి ఆచూకీ లభించలేదని భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది.

నేటి నుంచి 'గుంతలు లేని రోడ్లు'

- రూ.800 కోట్లు మంజూరు - మంత్రి బాలవీరాంజనేయస్వామి వెల్లడి

పింఛన్ అందజేస్తున్న మంత్రి స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు

'గుంతలు లేని రోడ్లు' అనే కార్యక్రమాన్ని శనివారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలాశ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.800 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మండల పరిధిలోని కారుమంచి గ్రామంలో ఎన్‌టిఆర్ భరోసా పథకం లబ్ధిదారులకు శుక్రవారం నగదు పంపిణీ చేశారు. మంత్రి స్వామి మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేస్తూ అభివద్ధికి, సంక్షేమానికి చిరునామాగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. జిల్లాలో మొత్తం 2,87,127 మంది లబ్ధిదారులకు రూ.122 కోట్లా 21 లక్షలు అందజేస్తున్నట్లు తెలిపారు. కొండపి నియోజకవర్గంలో 42,800 మంది లబ్ధిదారులకు రూ.18.09 కోట్లు, కారుమంచి గ్రామంలో 634 మందికి రూ.26.21 లక్షలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. దీపం-2 పథకం ద్వారా లబ్ధిదారులకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. గ్యాస్ సిలిండర్ డెలివరీ అయిన 24 గంటల నుంచి 48 గంటలలో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమచేయనున్నట్లు తెలిపారు. తొలుత గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి మంత్రి పూలమాల వేసి.. నివాళులర్పించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మానాయక్, తహశీల్దార్ ఆంజనేయులు, ఎంపిడిఒ దేవసేన కుమారి, సర్పంచి మన్నం శ్రీనివాసులు, టిడిపి నాయకులు ఈదర ప్రభాకర్, టిడిపి మండల అధ్యక్షుడు కామని విజయకుమార్, శింగరాయకొండ సిఐ విజయకుమార్, సచివాలయ ఉద్యోగులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

'పల్లె పండుగ' పనులపై ప్రత్యేక శ్రద్ధ

- డిసెంబర్ నాటికి పనులు పూర్తి
- అధికారులకు కలెక్టర్ తమీమ్‌అన్సారియా ఆదేశం

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీలో చేపట్టిన సిసి రోడ్లు, సైడ్ డ్రెయిన్ పనులు డిసెంబర్ నెలాఖరు నాటికి నాణ్యతతో పూర్తిచేసేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా డ్వామా, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కలెక్టర్ డ్వామా, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారులతో సమావేశమై.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ చట్టంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మంజూరైన 1140 కొత్త పనుల పురోగతిపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమంలో చేపట్టిన పనులకు సంబంధించి మ్యాపింగ్ ప్రక్రియ రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఒంగోలు, దర్శి, ఎస్ఎన్‌పాడు నియోజకవర్గాల పరిధిలోని మండలాల్లో చాలా వరకు పనులు ప్రారంభం కాలేదని, ప్రారంభం కాని పనులన్నీ వారం రోజుల్లో మొదలుపెట్టాలన్నారు. మండలాల వారీగా పనులకు సంబంధించి వారం వారం లక్ష్యాలను నిర్దేశించుకొని డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తి చేసేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని కలెక్టర్ ఏఈలను ఆదేశించారు. ఇసుక సరఫరాకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే ముందుగానే తెలపాలన్నారు. జరిగిన పనులకు సంబంధించి బిల్లులు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయాలని కలెక్టర్, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డ్వామా పీడీ జోసఫ్ కుమార్, పంచాయతీరాజ్ ఎస్ఈ బ్రహ్మయ్య, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖల ఈఈలు, డిఈలు, ఏఈలు పాల్గొన్నారు.

సమైక్యత పరుగులో పాల్గొన్న పోలీసులు

విశాల భారతావనిని ఏకతాటిపై నడిపించిన వల్లభాయ్ పటేల్

అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఐక్యతా దినోత్సవం కార్యక్రమాన్ని బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ వద్ద నిర్వహించారు. పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ పుష్పమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం 'రన్ ఫర్ యూనిటీ' (జాతీయ సమైక్యత పరుగు) కార్యక్రమానికి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. సుమారు రెండు కిలోమీటర్ల వరకు జరిగిన జాతీయ సమైక్యత పరుగులో పోలీస్ అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం అడిషనల్ ఎస్పీ పోలీస్ అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ అక్టోబర్ 21 నుండి ప్రారంభమైన పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు "రాష్ట్రీయ ఏక్తా దివస్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామన్నారు. భారతదేశ ఉక్కు మనిషిగా పిలువబడే సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలకపాత్ర పోషించారన్నారు. స్వాతంత్ర్య అనంతరం అనేక సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేసి ఐక్య భారత్ నిర్మాణానికి అలుపెరగని కృషి చేసి సమగ్ర భారతదేశానికి తుది రూపు ఇచ్చారన్నారు. భారతదేశ మొదటి ఉప ప్రధానమంత్రి, మొదటి హోం మంత్రిగా పనిచేసిన భారతదేశ ఉక్కు మనిషిగా పిలువబడే సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని 2014 సంవత్సర నుండి 'రాష్ట్రీయ ఏక్తా దివస్'గా దేశమంత నిర్వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, ఏ.ఆర్ డీఎస్పీ చంద్రమోహన్, పట్టణ సీఐ మహమ్మద్ జానీ, రూరల్ సిఐ గంగాధర్, రూరల్ సర్కిల్ సీఐ హరికష్ణ, ఆర్ఐలు మౌలుద్దీన్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

రూ.500 తీసుకుంటే అవినీతి.!

రూ.10 వేలు తీసుకుంటే.?

- 'డిసిహెచ్ఎస్' పరిధిలోని ఆసుపత్రుల్లో ద్వంద్వ వైఖరి..
- ఎంసిహెచ్‌లో పేషెంట్ల నుంచి డబ్బులు తీసుకున్న పారిశుధ్య కార్మికురాలు తొలగింపు..
- కొండపి ఆసుపత్రిలో సదరమ్ సర్టిఫికెట్‌కు ఎక్కువ డబ్బులు తీసుకున్న వైద్యుడిపై చర్యలు శూన్యం..

కొండపి సామాజిక ఆరోగ్య కేంద్రం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్, కొండపి

'పేదోడికి ఒక న్యాయం..పెద్దోడికి ఒక న్యాయం..' జిల్లాలో డిసిహెచ్ఎస్ పరిధిలోని ఏరియా ఆసుపత్రుల్లో ఇలాంటి ద్వంద్వ వైఖరే ప్రస్తుతం కనిపిస్తోంది. ఓ ప్రభుత్వాసుపత్రిలో పేషెంట్ నుంచి డబ్బులు తీసుకున్నందుకు ఓ పారిశుధ్య కార్మికురాలిని విధుల నుంచి తొలగించారు. మరో ప్రభుత్వాసుపత్రిలో వికలాంగుడి నుంచి సదరమ్ సర్టిఫికెట్ కోసం భారీగా డబ్బులు తీసుకున్నా.. సదరు డాక్టర్ మాత్రం విధుల్లోనే కొనసాగుతున్నారు. పేషెంట్ వద్ద పారిశుధ్య కార్మికురాలు డబ్బులు తీసుకోవడం తప్పే.. కానీ పింఛన్ కోసం తీసుకొనే సదరమ్ సర్టిఫికెట్‌ను వికలాంగుడి వద్ద ఓ డాక్టర్ రూ.పది వేలు తీసుకొని ఇవ్వడం తప్పు కాదా.? ఇలాంటి చర్యలు ప్రభుత్వానికీ నష్టం కాదా.?

ఒంగోలులోని మాతాశిశు వైద్యశాలలో డిశ్చార్జ్ అయ్యే పేషెంట్ తరపు బంధువుల నుంచి అక్కడి పారిశుధ్య కార్మికురాలు రూ.500 తీసుకుందని బాధితులు కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. కలెక్టర్ కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు ఇన్‌ఛార్జి డిసిహెచ్ఎస్ విచారణ చేసి.. సదరు పారిశుధ్య కార్మికురాలిని విధుల నుంచి తొలగించాలని సదరు ఏజెన్సీని ఆదేశించారు. దీంతో ఆమెను ఉద్యోగం నుంచి తొలగించారు.

కొండపిలోని సిహెచ్‌సిలో ప్రతి గురువారం ఆర్థోపెడిక్ విభాగంలో సదరమ్ శిబిరం నిర్వహిస్తారు. ఇందుకోసం రోగులు కొన్ని రోజుల ముందుగానే స్లాట్లో తమ పేర్లు నమోదు చేసుకొని ఇక్కడకు వస్తుంటారు. వారిని పరిశీలించి ప్రభుత్వం అందించే పింఛనుకు వీరు అర్హులా.? కాదా.? అని వైద్యుడు నిర్ధారిస్తారు. కొండపి ఆసుపత్రికి దర్శి సిహెచ్‌సి నుంచి ప్రతివారం వైద్యుడు వస్తుంటారు. కందుకూరు మండలానికి చెందిన ఓ వ్యక్తికి రోడ్డుప్రమాదంలో కాలు విరగడంతో అతడు వికలాంగుల పింఛను పొందేందుకు సదరమ్ ధ్రువపత్రం కోసం కొండపి సామాజిక ఆరోగ్య కేంద్రానికి స్లాట్ బుక్ చేసుకున్నారు. వైద్యుడి పరిశీలనకు హాజరయ్యారు. రెండు వారాల్లో ఇవ్వాల్సిన ధ్రువపత్రాన్ని ఇవ్వకుండా వాయిదాలు వేస్తూ.. సదరు డాక్టర్ తిప్పించుకున్నారు. అర్హత ఉన్నా తమకు ఎందుకు ధ్రువపత్రం ఇవ్వడం లేదని సదరు వికలాంగుడి కుటుంబసభ్యులు ఆ వైద్యుడిని సంప్రదించగా.. ఆయన తన మనుషుల ద్వారా మొదట రూ.15 వేలు డిమాండ్ చేశారు. చివరికి రూ.10 వేలు తీసుకొని ధ్రువపత్రం ఇచ్చారు. ఈ విషయమై ఒంగోలులోని డిసిహెచ్ఎస్ కార్యాలయానికి ఫిర్యాదు వచ్చింది. దీనిపై స్పందించిన డిసిహెచ్ఎస్ అధికారులు సదరు డాక్టర్‌ను సర్టిఫికెట్ల జారీ విధులు అప్పగించలేదు. ప్రస్తుతం దర్శిలోనే సదరు డాక్టర్ విధులు నిర్వహిస్తున్నారు. ఆయనపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు.

రూ.500 తీసుకున్నందుకు ఒక పారిశుధ్య కార్మికురాలిపై కలెక్టరేట్ నుంచి వచ్చిన ఆదేశాలతో వేగవంతంగా విచారణ చేసి.. ఆమెను తొలగించిన అధికారులు వికలాంగుడి వద్ద ఒక డాక్టర్ రూ.10 వేలు లంచం తీసుకున్నాడని ఫిర్యాదు అందినా.. అతనిపై ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడం గమనార్హం. దీనిపై ఇన్‌ఛార్జి డిసిహెచ్ఎస్ డాక్టర్ సూరిబాబును వివరణ కోరగా ఫిర్యాదు అందాక కొండపి సిహెచ్‌సిలో సదరమ్ శిబిరానికి దర్శి డాక్టర్‌ను పంపించటం లేదని, చీమకుర్తి సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ వేణు గోపాల్‌రెడ్డికి ఆ బాధ్యతలు అప్పగించామని చెప్పారు.

రాజకీయ 'సదరమ్'గం.!

కూటమి ప్రభుత్వం వచ్చాక వికలాంగ పింఛన్‌ను రూ.6 వేలు చేసింది. దీంతో వికలాంగులు సదరమ్ సర్టిఫికెట్ పొందేందుకు ఎక్కువగా దరఖాస్తు చేసుకుంటున్నారు. గతంలో వైసిపి ప్రభుత్వంలో సదరమ్ సర్టిఫికెట్లను ఇష్టారీతిన అప్పటి పాలకుల ప్రోత్సాహంతో డాక్టర్లు డబ్బులు తీసుకొని ఇచ్చారని జిల్లా ఎమ్మెల్యేలు కలెక్టరేట్‌లో తొలుత జరిగిన ప్రజాప్రతినిధుల పరిచయ కార్యక్రమం నుంచి ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. సదరు వికలాంగ పింఛన్లపై విచారణ చేయాలని పట్టుబడుతూనే ఉన్నారు. ఓ దశలో విచారణకు కూడా అధికార యంత్రాంగం సిద్ధమైంది. ఇప్పటికే డయాలసిస్ పేషెంట్లకు సంబంధించిన పింఛన్‌లపై విచారణ చేసేందుకు కలెక్టర్ ఐదుగురు వైద్యాధికారులతో ఓ కమిటీని నియమించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా డబ్బులు తీసుకొని డాక్టర్లు సదరమ్ సర్టిఫికెట్లు జారీ చేయడం కొండపిలో వెలుగుచూసింది. జిల్లా మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ప్రాతినిధ్యం వహించిన కొండపిలో, అదీ ఆయన గతంలో డాక్టర్‌గా విధులు నిర్వర్తించిన హాస్పిటల్‌లోనే ఇలాంటి ఘటన వెలుగులోకి రావడం గమనార్హం. ఇప్పటివరకు గత ప్రభుత్వంపై విమర్శలు చేసిన కూటమి ప్రజాప్రతినిధులు ఇప్పుడు ఏమి చేస్తారో చూడాలి. ఈ రాజకీయ చదరంగంలో అర్హులైన వికలాంగులకు అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత కూడా పాలకులపై ఉంది.